విలేఖరులు కావలెను

నర్సీపట్నం, కొయ్యూరు, కేడీపేట, గొలుగొండ, చింతపల్లి, రావికమతం, మాకవరపాలెం, తాళ్లపాలెం.

సెల్: 9393949345



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్



శ్రీ చండికా దేవి ఆలయం సెక్టార్-4, ఎంవీపీ కాలనీ, (ఇసుక తోట ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వెనుక) దర్శించండి


RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 261 విశాఖపట్నం, 5 ఆగస్టు 2022 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur


## రాజ్ చంద్ర మిషన్‌కు ప్రధాని అభినందన



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గుజరాత్ లోని వల్ సాడ్ జిల్లా ధరంపుర్ లో శ్రీమద్ రాజ్ చంద్ర మిషన్ కు చెందిన వివిధ ప్రాజెక్టుల లో కొన్నింటిని వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా ప్రారంభించడం తో పాటు, మరికొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో పాలుపంచుకొన్నవారి లో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయీ పటేల్ కూడా ఉన్నారు.

సభికులను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, ఆసుపత్రి పథకాలు అనేవి సమాజం లో మహిళల కు మరియు ఇతర ఆపన్న వర్గాల కు గొప్ప సేవ గా రుజువవుతాయి అని పేర్కొన్నారు. శ్రీమద్ రాజ్ చంద్ర మిశన్ అందిస్తున్న నిశ్శబ్ద సేవా భావన ను ఆయన ప్రశంసించారు.

ఈ మిశన్ తో తనకు ఉన్నటువంటి దీర్ఘకాలిక అనుబంధాన్ని ప్రధాన మంత్రి గుర్తుకు తెచ్చుకొంటూ, మతం యొక్క సేవ ను ప్రశంసించారు. ఈ విధమైనటువంటి కర్తవ్య పరాయణత్వం, 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' ను జరుపుకొంటున్న ప్రస్తుత తరుణం లో ఎంతో అవసరమైంది గా ఆయన పేర్కొన్నారు. గుజరాత్ లోని గ్రామీణ ప్రాంతాల లో ఆరోగ్య సంరక్షణ రంగం లో పూజ్య గురుదేవుల నాయకత్వం లో శ్రీమద్ రాజ్ చంద్ర మిశన్ చేసినటువంటి ప్రశంసాపాత్రమైన కార్యాల పట్ల ప్రధాన మంత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు. పేదల కు సేవ చేయాలి అనేటటువంటి ఈ మిశన్ యొక్క వచన బద్ధత, నూతన ఆసుపత్రి ద్వారా బలోపేతం అయింది అని ఆయన అన్నారు. ఈ ఆసుపత్రి మరియు పరిశోధన కేంద్రం తక్కువ ఖర్చు లో నాణ్యమైనటువంటి ఆరోగ్య సంరక్షణ ను అందరికీ అందుబాటు లోకి తీసుకు వస్తుంది. "ఇది 'అమృత కాలం' లో ఒక ఆరోగ్యవంతమైన భారతదేశం అనే దృష్టి కోణాని కి శక్తిని సంతరిస్తుంది. అంతేకాకుండా, ఆరోగ్య సంరక్షణ రంగం లో 'సబ్ కా ప్రయాస్' ('అందరి ప్రయత్నాలు') అనే భావన ను కూడా బలపరుస్తుంది" అని ఆయన అన్నారు.

"దేశం 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' లో భారతదేశాన్ని బానిసత్వ సంకెళ్ళ నుంచి బయటకు తీసుకు రావడం కోసం కృషి చేసిన తన సంతానాన్ని స్మరించుకొంటోంది. ఈ దేశ చరిత్ర లో శ్రీమద్ రాజ్ చంద్ర గారు వంటి ఒక రుషి యొక్క ఘనమైన తోడ్పాటు కూడా ఒక భాగం గా ఉంది" అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. రాజ్ చంద్ర జీ అంటే గాంధీ మహాత్ముడి కి ఎంతో అభిమానం అని ఆయన వివరించారు. శ్రీమద్ పక్షాన అనేక కార్యాల ను కొనసాగిస్తూ వచ్చినందుకు గాను రాకేశ్ కి ప్రధాన మంత్రి తన కృతజ్ఞత ను వ్యక్తం చేశారు.

మహిళలు, ఆదివాసీలు, ఇంకా ఆదరణ కు నోచుకోకుండా మిగిలిపోయిన వర్గాల వారికి సాధికారిత ను కల్పించడం కోసం తమ జీవితాల ను అంకితం చేసినటువంటి వ్యక్తులు దేశ అంతఃసాక్షిని సజీవం గా ఉంచుతున్నారని ప్రధాన మంత్రి అన్నారు. సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఫార్ విమెన్ ను స్థాపించే క్రమం లో ఒక పెద్ద అడుగు వేయడాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, విద్య ద్వారా, నైపుణ్యాల ద్వారా కుమార్తెల సశక్తీకరణ జరగాలి అని శ్రీమద్ రాజ్ చంద్ర గారు గట్టి గా చెప్పేవారు అని ప్రధాన మంత్రి అన్నారు. చిన్న వయస్సు లోనే మహిళల కు సాధికారిత కల్పించాలి అనే విషయమై శ్రీమద్ గారు ఎంతో చిత్తశుద్ధి తో మాట్లాడేవారు. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' తరుణం లో దేశం లోని మహిళా శక్తి ని జాతీయ శక్తి రూపం లో ముందు వరుస లోకి తీసుకు రావడం అనేది మన అందరి మీద ఉన్న బాధ్యత అని ప్రధాన మంత్రి అన్నారు.

సోదరీమణులు మరియు పుత్రికలు వారి జీవితాల లో ముందంజ వేయడం లో వారికి అడ్డువస్తున్న ప్రతి ఒక్క అంశాన్ని తొలగించడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. భారతదేశం ప్రస్తుతం అనుసరిస్తూ ఉన్నటువంటి ఆరోగ్య విధానం మన చుట్టుపక్కల నివసిస్తున్నటువంటి ప్రతి ఒక్క జీవి యొక్క ఆరోగ్యం గురించి పట్టించుకొంటోంది అని కూడా ప్రధాన మంత్రి పేర్కొన్నారు. భారతదేశం ఒక్క మానవుల కోసమే కాకుండా, పశువుల కోసం కూడాను జాతీయ స్థాయి టీకాకరణ ప్రచార ఉద్యమాన్ని నిర్వహిస్తోంది అని ఆయన తెలియ జేశారు.

**ప్రాజెక్టు ను గురించిన వివరాలు :** వల్ సాడ్ లోని ధరంపుర్ లో శ్రీమద్ రాజ్ చంద్ర ఆసుపత్రి కోసం సుమారు 200 కోట్ల రూపాయలు ఖర్చు అయింది. 250 పడకల సామర్థ్యం కలిగిన మల్టి స్పెశాలిటి హాస్పిటల్

(మిగతా 2లో)

## అమ్మాజీ కుమార్తె వివాహానికి ముఖ్యమంత్రి





**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెదపాటి అమ్మాజీ కుమార్తె వివాహం నిమిత్తం గురువారం ఉదయం 11:35 నిమిషాలకు కాకినాడ జిల్లా తునిలో రాజా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి రాష్ట్ర మంత్రులు, శాసనమండలి, శాసన సభ్యులు, జిల్లా అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు రాజకీయ ప్రముఖులు ఘన స్వాగతం పలికారు.

**హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రిని కలిసిన ప్రముఖులు.. :-** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు, శాసనమండలి సభ్యులు పండుల రవీంద్రబాబు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్పర్సన్ దవులూరి దొరబాబు, పిఠాపురం, జగ్గంపేట, కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పెండెం దొరబాబు, జ్యోతుల చంటిబాబు, కురసాల కన్నబాబు, కాకినాడ జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా, అనకాపల్లి జిల్లా కలెక్టరు రవికుమార్ పటాన్ శెట్టి, కాకినాడ ఎస్పీలు ఎం.రవీంద్రనాథ్ బాబు,తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ విప్పర్తి

(మిగతా 2లో)

## ఏడుగురు కొత్త న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం



ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నూతన జడ్జిలుగా ఏడుగురు ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నూతన జడ్జీలతో గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ ప్రమాణస్వీకారం చేయించారు. తాజాగా సుప్రీంకోర్టు కొలీజియం వీరి పేర్లను ప్రతిపాదిస్తూ కేంద్రానికి పంపింది. కేంద్రం ఆమోదించడంతో వీరంతా హైకోర్టు జడ్జీలుగా నియమితులయ్యారు.

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఇవాళ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులుగా ఏడు గురు ప్రమాణ స్వీకారం చేశారు. కొత్త జడ్జీలతో గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ ప్రమాణం చేయించారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. మొత్తం ఏడుగురు నూతనంగా ప్రమాణం చేయగా, వారిలో నలుగురు న్యాయమూర్తులుగా, ముగ్గురు అదనపు న్యాయమూర్తులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

ఇవాళ జరిగిన కార్యక్రమంలో ముందుగా జస్టిస్ అడుసుమల్లి వెంకట రవీంద్రబాబు హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణం చేశారు. ఆ తర్వాత జస్టిస్ డాక్టర్ వక్కలగడ్డ రాధా కృష్ణ కృపా సాగర్, జస్టిస్ శ్యాంసుందర్ బండారు, జస్టిస్ శ్రీనివాస్

(మిగతా 2లో)

## ఏయూలో ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వ విద్యాలయంలో ఒత్తిడిలేని విద్యా విధానాన్ని అందిస్తున్నామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో నూతనంగా దాదాపు రూ 1.10 కోట్ల వ్యయంతో నిర్మించిన తరగతి గదుల సముదా యం, రూఫ్‌టాప్ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం, క్యాంటీన్ సముదాయాలను ఆయన విద్యార్థులతో కలసి ప్రారంభించారు. అనంతరం వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఆనందాయకంగా విద్య బోధన, అభ్యసనం ఉండాలనే ఉద్దేశంతో మౌళిక వసతులు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అదే విధంగా నాడు-నేడు స్ఫూర్తితో విద్యార్థులకు అవసరమైన టాయిలెట్స్, విద్యార్థినులకు అదనపు టాయిలెట్స్, రెస్ట్‌రూమ్‌లు సైతం ఏర్పాటు చేసామన్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో గత సంవత్సరం ఎన్విరాన్ మెంటల్ ఇంజనీరింగ్ కోర్సును ప్రారంభించామని, ఈ విద్యా సంవత్సరం ఫుడ్ టెక్నాలజీ కోర్సును ప్రారంభిస్తున్నామన్నారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్సును సైతం ప్రారంభించడం జరుగుతుందన్నారు.

ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు మరొక మంచి అవకాశం ఇస్తున్నామన్నారు. ఇక్కడ ఇంజనీరింగ్ చేరే విద్యార్థులు ఆస్ట్రేలియాలో వెస్ట్రన్ ఆస్ట్రేలియా యూనివర్సిటీలో, అమెరికాలోని పర్డ్యు యూనివర్సిటీలో చదువుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. రెండేళ్లు ఏయూలో, మిగిలిన రెండు సంవత్సరాలు వెస్ట్రన్ ఆస్ట్రేలియా వర్సిటీ, పర్డ్యు వర్సిటీలలో చదివే అవకాశం ఇస్తామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రపంచంలో అత్యుత్తమ విశ్వవిద్యాలయాలలో చదువుకునే అవకాశం కల్పిస్తున్నామని, ఈ దిశగా త్వరలో ఎంఓయూ చేసుకుంటున్నామన్నారు. ఇటీవల వెస్ట్రన్ ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయం ప్రతినిధులు ఏయూను సందర్శించి సంయుక్తంగా కోర్సుల నిర్వహణకు ప్రతిపాదన చేసారన్నారు.

ఏయూ సంగీత విభాగానికి అనుసంధానంగా డిజిటల్ రికార్డింగ్ స్టూడియోను రూ 5 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించిన ఎంఓయూను త్వరలో చేసుకుంటున్నట్లు వెల్లడించారు. దీని ద్వారా సౌండ్ ఇంజనీరింగ్‌లో కోర్సులను

(మిగతా 2లో)

## త్రాగునీటి నిర్వహణపై కమిషనర్ ఆదేశాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో నీటి వృధాను అరికట్టాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ మంచినీటి విభాగపు అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జోన్-4, 37వ వార్డు పరిధిలోని రెల్లి వీధి, జబ్బరి తోట, పెయిన్టర పేట తదితర ప్రాంతాలలో వార్డు కర్పోరేటర్ చెన్నా జానకీరామ్ తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ త్రాగునీరు వృదాగా పోతుందని, ప్రతి కుళాయికి నాబ్‌లు అమర్చి నీటి వృధాని అరికట్టాలని అధికారులను ఆదేశించారు. వార్డు మురికివాడ ప్రాంతం అయినందున ఇక్కడ వున్న ఇళ్ళ పైకప్పులపై చెత్త, వ్యర్థాలు, కర్రలు వున్నాయని, వాటిని తొలగించి ఇళ్ళ పైకప్పులపై వ్యర్థాలు లేకుండా చూడాలని ప్రజలకు సూచించారు. వార్డులో యుజిడి చాలా చోట్ల కొన్ని నెలల నుండి పొంగుతుందని దానిని పరిష్కరించాలని స్థానిక ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకు రాగా కమిషనర్ స్పందిస్తూ యుజిడి సమస్యను దగ్గరుండి శుభ్రం చేయంచారు. శాశ్వత పరిష్కారం కొరకు టెండర్లు పిలిచామని అధికారులు కమిషనర్ దృష్టికి తీసుకోచ్చారు. అనంతరం సీజనల్ వ్యాధులపై ఏర్పటుచేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధులపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా చర్యలు చేపట్టాలని, ఫాగింగ్, స్ప్రే యింగ్ ఎప్పటికప్పుడు చేయాలని మలేరియా అధికారులను ఆదేశించారు. పూల కుండీలు, ఖాళీ సీసాలు, నీటి తొట్టెలలో నీరు నిల్వ లేకుం డా చూడాలని స్థానిక ప్రజలకు సూచించారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ చక్రవర్తి, ఎసిపి వెంకటేశ్వరరావు, ఎఎంఓహెచ్ డాక్టర్ ఎన్ కిషోర్, కార్యనిర్వాహక ఇంజినీరు డి వి రమణ మూర్తి, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వేను సకాలంలో పూర్తి చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వై.ఎస్.ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం క్రింద ఎంపిక చేసిన గ్రామాల్లో భూముల రీసర్వే ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఎ కమిషనర్ సాయి ప్రసాద్ జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లను ఆదేశించారు. గురువారం ఉదయం సిసిఎల్ఎ కమీషనర్ సాయిప్రసాద్ బియాండ్ ఎస్.ఎల్.ఎ, రీసర్వేలపై జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యూటేషన్లలో చేయవలసిన మార్పులను వచ్చే వారానికి పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాల్లో మ్యుటేషన్లలో ఉన్న సమస్యలను పరిష్కరించి సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. బియాండ్ ఎస్.ఎల్.ఏ ఎక్కువగా ఉన్నాయని, వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

రీసర్వే బాగానే జరుగుతుందని, వాటితో పాటు మ్యుటేషన్లు ఎస్.ఎల్.ఏలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్వే పనులు పూర్తయిన గ్రామాల్లో నోటిఫికేషన్ జారీ చేయాలని, అలాగే సర్వే పూర్తయిన గ్రామాల్లో రిజిస్ట్రేషన్ పనులు వేగవంతం చేయాలన్నారు. వి.ఆర్.ఓ, ఉప తహసీల్దార్, తహసీల్దార్ లాగిన్ లో ఉండే సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు వెళ్లాలని, వచ్చే సమావేశానికి పెండింగ్ ఉంటే సంబంధిత ఉప తహశీల్దార్లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను హెచ్చరించారు.

ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. ఏ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కె. యస్.విశ్వనాథన్,జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి, భూసర్వే మరియు రికార్డుల శాఖ సహాయ సంచాలకులు ఆర్. విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.ఖ12


WANTED
ADVERTISEMENT FRANCHISEES
VISAKHA SAMACHARAM
Telugu Daily
(www.visakhasamacharam.com)
(Published since 1990 & having properties worth Ten Crore Rupees) established at Visakhapatnam, Andhra Pradesh along with its Group wish to Award Franchise to Eminent, Talented, Hard working Persons at all the Important TOWNS & CITIES ALL OVER INDIA.
ACTIVITIES
* Advertisements * Real Estate * Solar Connections * Event Managements * Matrimony * Ayurvedic Medicines * Special Traditional Sweets * Cultural Events
Investment : Rs/- 2,00,000/-
Attractive Revenue Assured
Interested Persons only can apply with biodata, present business activities, experience to 8247526179 by whatsapp

(మొదటి పేజీ తరువాయిలు)

## రాజ్ చంద్ర మిషన్‌కు ప్రధాని అభినందన

ఇది. దీని లో అత్యధునాతనమైనటువంటి వైద్య సంబంధి మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అవి ప్రపంచ శ్రేణి తృతీయ స్థాయికి చెందిన వైద్య చికిత్సల ను అందించగలవుబీ ప్రత్యేకించి గుజరాత్ లోని దక్షిణ ప్రాంత ప్రజల కు దీని వల్ల ప్రయోజనం సిద్ధించనుంది.

శ్రీమద్ రాజ్ చంద్ర ఏనిమల్ హాస్పిటల్ ను 150 పడకల సదుపాయం కలిగివుండేదిగా తీర్చిదిద్దేందుకు ఇంచుమించు 70 కోట్ల రూపాయల వ్యయం తో నిర్మించడం జరుగుతుంది. ఈ ఆసుపత్రి కి అగ్ర శ్రేణి సదుపాయాల ను సమకూర్చడం తో పాటుగా పశు వైద్యులు మరియు అనుబంధ సిబ్బంది తో కూడిన ఒక జట్టు ను ప్రత్యేకం గా సమకూర్చనున్నారు. ఈ ఆసుపత్రి పశువుల పోషణ కు మరియు సంరక్షణ కు అటు సాంప్రదాయిక వైద్యాన్ని, ఇటు సమగ్రమైన చికిత్సల ను కూడా అందిస్తుంది.

శ్రీమద్ రాజ్ చంద్ర సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఫార్ విమెన్ ను 40 కోట్ల రూపాయల అంచనా వ్యయం తో నిర్మించడం జరుగుతుంది. దీనిలో వినోద కార్యక్రమాల కు ఉద్దేశించిన సదుపాయాలు, స్వీయ వికాసం సంబంధి సమావేశాల కు తరగతి గదులు, విశ్రాంతి ప్రదేశాలు ఉంటాయి. దీనిలో 700కు పైగా ఆదివాసి మహిళల ను నియమించుకోవడం జరుగుతుందిబీ అంతేకాక తరువాత తరువాత వేల మంది కి ఈ కేంద్రం ఉపాధి ని అందిస్తుంది

## రాజ్ చంద్ర మిషన్‌కు ప్రధాని అభినందన

వేణుగోపాలరావు, పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు, పెందుర్తి శాసనసభ్యులు అన్నమరెడ్డి అదీప్ రాజ్, కాకినాడ నగరపాలక సంస్థ మేయర్ సుంకర శివ ప్రసన్న, తుని పురపాలక సంఘం చైర్ పర్సన్ ఏలూరి సుధారాణి, ఆంధ్రప్రదేశ్ సర్వీస్ కమిషన్ మెంబర్ ఎన్.సోనివుడ్, కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, ఇతర ప్రజాప్రతినిధులు తుని పురపాలక సంఘం కౌన్సిలర్లు, రాజకీయ ప్రముఖులు ఉన్నారు.

## ఏడుగురు కొత్త న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం

వూటుకూరు హైకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణం చేశారు. అదనపు న్యాయమూర్తులుగా జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీ నరసింహ చక్రవర్తి, తల్లాప్రగడ మల్లికార్జున రావు, దుప్పల వెంకట

రమణ ప్రమాణస్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వై.లక్ష్మణరావు, జీఏడీ ముఖ్యకార్యదర్శి ఆర్.ముత్యాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏయూలో ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం ప్రారంభం

నిర్వహిస్తామన్నారు. సినిమా రంగంలో సౌండ్ ఇంజనీరింగ్ కోర్సులు చేసిన వారికి భారీ వేతనాలతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఏయూలోని కె.వి గోపాలస్వామి ఆరుబయలు రంగస్థలం(ఓపెన్ ఎయిర్ థియేటర్)కు సీటింగ్ ఏర్పాట్లు త్వరలో పూర్తిచేసి పూర్తిస్తాయిలో అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

విభాగ పూర్వవిద్యార్థి అమల్ రాజ్ సహాయంతో విద్యార్థులకు ఉపాధిని అందించే విధంగా డిజిఫాక్ట్ సంస్థను ఏయూలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లో కోడ్ టెక్నాలజీపై వీరు పనిచేస్తారని, సిఎస్ఈతో పాటు ఇతర విభాగాల విద్యార్థులకు ఉపాధి అవకాశాల కల్పనకు వీరు కృషిచేస్తారని, కొద్దిరోజుల్లో ఇది పూర్తస్థాయిలో సేవలు ప్రారంభిస్తుందన్నారు.

సిఎస్ఇ విభాగంలో ఏర్పాటు చేసిన రూఫ్‌టాప్ ఓపెన్ ఆడిటోరియంలో ప్రముఖ సినీ గాయకుడు, ఏయూ సంగీత విభాగం పరిశోధక విద్యార్థి ధనుంజయ్ హాజరయ్యారు. పలు పుష్ప, రేసుగుర్రం తదితర సినిమాలలో గీతాలను ఆలపించి, విద్యార్థులను ఉత్సాహపరిచారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్, విభాగాధిపతులు ఆచార్య కె.నాగేశ్వర రావు, విజనాయంద రావు, ఆచార్యులు, పరిశోధకులు, డీన్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జీవీఎంసీ జోనల్ కార్యాలయం టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీబీ సోదాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా అనకాపల్లి జీవీఎంసీ జోనల్ కార్యాలయంల టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీబీ అడిషనల్ ఎస్పీ శ్రావణి నేతృత్వంలో ఏసీబీ అధికారులు పలు రికార్డులను స్వాధీనం చేసుకొని తనిఖీలు నిర్వహిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం పై ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ సిబ్బందిని అలాగే సచివాలయ టౌన్ ప్లానింగ్ సెక్రెటరీలను విచారిస్తున్నారు. పూర్తి విచారణ జరిగేసరికి సమయం పడుతుందని ఏసీబీ అడిషనల్ ఎస్పీ శ్రావణి తెలిపారు.

## లోకేష్ బాబుపై అనుచితి వ్యాఖ్యలు చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారిపై వైసీపీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, వైకాపా నాయకులు గుర్రం దేవేందర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ భీమిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కోరాడ రాజుబాబు ఆదేశాల మేరకు భీమిలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది ఈ కార్యక్రమం భీమిలి నియోజకవర్గ తెలుగు మహిళ కమిటీ,తెలుగు యువత కమిటీ, టి.ఎన్.ఎస్.ఎఫ్ కమిటీలు ఆధ్వర్యంలో భీమిలి పోలీసు స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు గోడి అరుణ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు బోయి రమాదేవి,4వ వార్డు మహిళ అధ్యక్షురాలు వాసుపల్లి పోలమ్మ 6 వార్డు మహిళ అధ్యక్షురాలు పెంటపాటి బబ్బెలు దాసరి కాంతమ్మ భీమిలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు శినగం రామకృష్ణ,ఉపాధ్యక్షులు పాసి త్రినాధ్ కుమార్, ప్రధాన కార్యదర్శి దంతులూరి సిద్ధార్థ వర్మ 1,3,4 వార్డుల తెలుగు యువత అధ్యక్షులు గోరే సదానంద,కనకల అప్పలనాయుడు, భీమిలి నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు మరుపిళ్ళరాజేంద్రప్రసాద్ రాష్ట్ర టి.ఎన్. ఎస్. ఎఫ్. అధికార ప్రతినిధి లెంక సురేష్, భీమిలి నియోజకవర్గ జనరల్ సెక్రటరీ కోరాడ వైకుంఠం,భీమిలి నియోజకవర్గ టి. ఎన్. ఎస్. ఎఫ్. సెక్రెటరీ బసన అప్పలరాజు, వైస్ ప్రెసిడెంట్ కంటుబోతు సుమంత్ నాయుడు,4వ వార్డు టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు సురాడ రవి నీలాపు అప్పల రెడ్డి తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## రూ.120.62 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన నగర మేయర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రతినిధులతో కలిసి ముందుకు వెళ్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె మూడవ జోన్, 16వ వార్డు పరిధిలోని పాత వెంకోజీపాలెం, రజకవీధి, కెఆర్ఎం కాలనీ, ఇసుకతోట తదితర ప్రాంతాలలో సుమారు రూ.120.62 లక్షల రూపాయలతో తారు రోడ్లు, కాలువలు, ప్రహరీ గోడ, కల్వర్టుల నిర్మాణం తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్రమాన్ని విజయనిర్మల, స్థానిక వార్డు కార్పొరేటర్లు మొల్లి లక్ష్మి అప్పారావుతో కలిసి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో అందరి సహకారంతో నగరంలో ఉన్న ప్రతి వార్డుని అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా వార్డులో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు దృఢ సంకల్పంతో ఉన్నామన్నారు. వార్డులో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా త్రాగు నీరు, విద్యుత్తు, పారిశుధ్యంతో పాటు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. వైఎస్ఆర్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, గతంలో ఎన్నడూ లేనివిధంగా పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని వాలంటరీ వ్యవస్థ ద్వారా వివరాలు సేకరించి అర్హులైన కొత్తవారికి ఈ నెలలో పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీనివాసరావు, వైఎస్సార్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న పట్టణాభివృద్ధి ప్రభావాలపై ఫోటోగ్రఫీ పోటీ పోస్టర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సిటీస్ కార్యక్రమం కింద నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ పౌరుల యొక్క దృక్కోణంలో భారతదేశంలోని వినూత్న ఆవిష్కరణలతో నడిచే పట్టణ అభివృద్ధి యొక్క ప్రభావాలను వివరించే ఉద్దేశ్యంతో "Cities of Tomorrow" అనే ఫోటోగ్రఫీ పోటీని నిర్వహిస్తున్నారు. ఈ పోటీకి సంభందించిన పోస్టర్ ను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమీషనర్ డాక్టర్ జి లక్ష్మీశ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఎస్ ఎస్ వర్మ, చీఫ్ ఇంజనీర్ రవికృష్ణ రాజుతో పాటు జివిఎంసి అధికారులు, ఎన్ఐయుఎ ప్రతినిధులు మరియు స్మార్ట్ సిటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఈ సందర్భంలో వారిరువురూ మాట్లాడుతూ ఈ పోటి లో బహిరంగ ప్రదేశాలు, సస్టైనబుల్ మొబిలిటీ, ఈ-గవర్నెన్స్ మరియు సామాజిక ఆవిష్కరణ అనే 4 థీమ్స్ నుండి ఆహ్వానాలను స్వీకరిస్తున్నారు. ఈ 4 థీమ్ లలో ఏ థీమ్ నుండి అయిన 3 ఫొటోస్ లను ఈ పోటీకి పంపించవలసి వుందని వారు తెలిపారు.

ప్రఖ్యాత ఫోటోగ్రాఫర్లు మిస్టర్ రఘు రాయ్, శ్రీమతి కేతకీ సేత్ మరియు మిస్టర్ సౌనక్ బెనర్జీలతో కూడిన ప్యానెల్ ఆధ్వర్యంలో ఎంపిక జరుగుతుందని, మొదటి బహుమతి రూ. 50,000/- రెండవ బహుమతి రూ. 25,000/- మరియు మూడవ బహుమతి రూ. 10,000/- లను బహుమతులుగా అందజేస్తారు. విజేత ఎంట్రీలు అక్టోబర్ 2022లో న్యూ ఢిల్లీలోని ఇండియా హాబిటాట్ సెంటర్‌లో జరిగే పబ్లిక్ ఎగ్జిబిషన్‌లో కూడా ప్రదర్శించబడతాయని తెలిపారు. ఈ పోటిలో పాల్గొనటానికి చివరి తేది ఆగష్టు 26, 2022. మరిన్ని వివరాల కోసం ఈ వెబ్ సైట్ ను చూడండి https://niua.in/citiis/citiis-photos-competition.

## రోడ్డు పనులకు మంత్రి ధర్మాన శంకుస్థాపన



శ్రీకాకుళం రూరల్ : సింగుపురం పంచాయతీ, ఆదిత్య నగర్ కాలనీలో చేపట్టనున్న రోడ్డు పనులకు రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు శంకుస్థాపన చేశారు. ఇరవై లక్షల రూపాయల వ్యయంలో రెండు కిలోమీటర్ల పరిధిలో కొత్తగా రహదారి పనులు చేయనున్నారు. ఈ మేరకు ఇందుకు సంబంధించి శాఖాపరమైన అనుమతులు, నిధుల మంజూరు కూడా పూర్తయ్యాయని, రోడ్డు పనులు పూర్తైతే ఈ ప్రాంతం మరింత అభివృద్ధికి నోచుకుంటుందని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు, ఎమ్మార్వో వెంకట్రావు, ఎంపిడివో వెంకట్ రామన్, రాజేంద్రన్, సర్పంచ్ ఆదిత్య, ఎంపిటిసిలు బగ్గు అప్పారావు, నక్క శంకర్, అంబటి శ్రీనివాసరావు, ఎచ్చెర్ల శ్రీధర్, చల్లా శ్రీనివాసరావు, సీజు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## అజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా దేశమును ప్రేమించు మన్నా ప్రత్యేక కార్యక్రమం

ఎచ్చెర్ల : అజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా గరిమెళ్ళ విజ్ఞాన కేంద్రం, నందమూరి తారకా రామారావు పాఠశాలలో పూర్వవిద్యార్థుల సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్న "దేశమును ప్రేమించు మన్నా" కార్యక్రమంలో భాగంగా, ఆగస్టు 5 శుక్రవారం సాయంత్రం 5 గంటలకు స్థానిక బాపూజీ కళామందిర్లో ప్రత్యేక కార్యక్రమాలు జరుగనున్నవి ఈ కార్యక్రమానికి కలెక్టరు శ్రీకేశ్ , ఎస్.పి శ్రీమతి జి.ఆర్. రాధిక, నగరపాలక సంస్థ కమిషనర్ ఓబులేసు పాల్గొంటున్నారు. ప్రత్యేక ప్రసంగం శ్రీరాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి చేయనున్నారు. ప్రముఖ సాహితీవేత్త, విశ్లేషకులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అయిన శ్రీ చంద్ర శేఖరరెడ్డి విశ్లేషణాత్మక సందేశం ప్రత్యేక ఆకర్షణ కానున్నదని నిర్వాహకులు తెలిపారు. సభ అనంతరం " మాకొద్దీ తెల్ల దొరతనము నాటిక, బాల బాలికల బృంద నృత్యాలు, దేశభక్తి, యువ సినీగీతాల ప్రదర్శన ప్రేక్షకులకు ఆహ్లాదం అందించనున్నాయి. సాహిత్యాభిమానులు, ప్రజలు సకాలంలో హాజరై సభాకార్య క్రమాలను విజయవంతం చేయాలని విజికే, మూర్తి, జామి భీమశంకర రావు పిలుపునిచ్చారు.

# బియాండ్ ఎస్.ఎల్.ఏ ఉండరాదు

శ్రీకాకుళం, ఆగస్టు 04 : జిల్లాల్లో మ్యుటేషన్లలో ఉన్న సమస్యలను పరిష్కరించి సిద్ధం చేసుకోవాలని సిసిఎల్ఏ సాయిప్రసాద్ జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లను ఆదేశించారు. బియాండ్ ఎస్. మ్యుటేషన్లు బియాండ్ ఎస్.ఎల్.ఎలు, రీసర్వేలపై జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లతో సిసిఎల్ఎ కమీషనర్ సాయిప్రసాద్ గురువారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ మ్యూటేషన్లలో చేయవలసిన మార్పులను వచ్చే వారానికి పూర్తిచేయాలని ఆదేశించారు. బియాండ్ ఎస్.ఎల్.ఏ ఎక్కువగా ఉన్నాయని, వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో రీసర్వే బాగానే జరుగుతుందని, వాటితో పాటు మ్యుటేషన్లు ఎస్.ఎల్.ఏలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వి.ఆర్.ఓ, ఉప తహసీల్దార్, తహసీల్దార్ లాగిన్ లో ఉండే సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు వెళ్లాలని, వచ్చే సమావేశానికి పెండింగ్ ఉంటే సంబంధిత ఉప తహశీల్దార్లపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ వీడియో సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఎం.విజయ సునీత,జిల్లా రెవెన్యూ అధికారి ఎం. రాజేశ్వరి, భూసర్వే మరియు రికార్డుల శాఖ సహాయ సంచాలకులు ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

శుక్రవారం 5-8-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయనం వర్ష రుతువు
శ్రావణ మాసం

తిథి : శు. అష్టమి రా. 03.55
నక్షత్రం : స్వాతి సా. 06.32 వ.
వర్జ్యం : రా. 11.57 ల 01.29 వ.




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.
సెల్ : 9440537607


## షేక్ కృష్ణకు జనతా ఫౌండేషన్ ఆర్థిక సాయం



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** స్థానిక మిరపకాయలు వీధిలో నివాసముంటున్న షేక్ కృష్ణ ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ కంప్యూటర్ అప్డేట్ సరిగ్గా లేకపోవడం వల్ల 2022 ఆగస్టు నెల నుండి జనవరి 2023 వరకు పెన్షన్ రాదని అధికారులు చెప్పగా ఈ విషయమై జనతా ఫౌండేషన్ సభ్యుల ద్వారా జమ్మూకి తెలియజేసినప్పుడు జనతా ఫౌండేషన్ మాట ఇచ్చి ఆర్థికంగా సహాయం చేస్తామని చెప్పారు వారు ఇచ్చిన మాట ప్రకారం ఈనెల అనగా ఆగస్టు 2022 నుండి జనవరి 2023 వరకు ప్రతినెల 3000 రూపాయలు ఆర్థికంగా సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో జనతా ఫౌండేషన్ అధ్యక్షులు జమ్మూ ,రాజా, లక్ష్మి సుబ్బలక్ష్మి ,సబీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణ స్థలంలో హెచ్చరిక బోర్డు




**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** తోటవీది వద్ద ఆక్రమణ కు గురి అవుతున్న సుమారు 25 లక్షల విలువ చేసే జివిఎంసి స్థలం నకు సంబంధించి పత్రికలలో వచ్చిన వార్తలకు అధికారులు స్పందించి టౌన్ ప్లానింగ్ అధికారి కె.ఝాన్సీ సిబ్బందితో వచ్చి ఆక్రమణ స్థలంలో పునాదులు కూల్చి వేసి హెచ్చరిక బోర్డు ను అమర్చారు.

## ఆంధ్రప్రదేశ్‌లో 12 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు



**న్యూఢిల్లీ:** అత్యాచారం కేసులు, చిన్నారులపై జరిగే లైంగిక అత్యాచారం కేసులను (పోక్సో) త్వరతిగతిన పరిష్కరించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశలో 12 ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేసినట్లు కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు. రాజ్యసభలో గురువారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. క్రిమినల్ లా చట్టానికి అనుగుణంగా అత్యాచారం, పోక్సో కేసుల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం కింద దేశంలో 1023 ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేయాలని 2019 అక్టోబర్‌లో న్యాయ మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ప్రస్తుతం దేశంలో728 ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టులు పని చేస్తున్నట్లు అయన తెలిపారు.

ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుల కాలపరిమితిని ఒక ఏడాదికి మాత్రమే పరిమితం చేయాలని ముందుగానిర్దేశించినా తదుపరి 2023 మార్చి 31 వరకు వీటిని కొనసాగించాలని నిర్ణయించుకున్నట్లు మంత్రి చెప్పారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు 1,572 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. అందులో కేంద్ర ప్రభుత్వం వాటా 971 కోట్ల రూపాయలని మంత్రి తెలిపారు. నిర్భయ నిధుల నుంచి కేంద్రం తన వాటాను కేటాయిస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఈ ఏడాది జూన్ నాటికి దేశంలోని అన్ని ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టులలో కలిపి లక్షకు పైగా కేసులను పరిష్కరిం చినట్లు మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల పనితీరును మదింపు చేసిన నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ నివేదిక ప్రకారం మొత్తం పోక్సో కేసులలో 17.64% కేసులలో శిక్షలు విధించినట్లు తెలిపారు.ప్రత్యేక కోర్టులు మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు ఆన్‌లైన్‌మానిటరింగ్ పద్ధతి ద్వారా నెలవారీ సమీక్షలు, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో తమ మంత్రిత్వ శాఖ తరచుగా వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తుస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 5-8-2022


## జంధ్యాల పూర్ణిమ , శ్రావణ పూర్ణిమ ప్రాశస్త్యం

శ్రావణ పూర్ణిమను జంధ్యాల పూర్ణిమ అని కూడా అంటారు. ఈ రోజున నూతన యజ్ఞోపవీత ధారణ చేసి , జప , అర్చనాదులను నిర్వహిస్తుంటారు. యజ్ఞోపవీతము అనే పదము 'యజ్ఞము' 'ఉపవీతము' అనే రెండు పదాల కలయికవల్ల ఏర్పడింది. యజ్ఞము అంటే 'యాగము' 'ఉపవీతము' అంటే దారము అనే అర్థాలున్నాయి. యజ్ఞోపవీతము అంటే యాగకర్మ చేత పునీతమైన దారము అని అర్థము.

యజ్ఞోపవీతం సాక్షాత్తూ గాయత్రీదేవికి ప్రతీక. పరమ పవిత్రమైన యజ్ఞోపవీత ధారణవల్ల జ్ఞానాభివృద్ధి కలుగుతుందని , యజ్ఞం ఆచరించిన ఫలితం కలుగుతుందని వేదోక్తి. యజ్ఞోపవీతాన్నే జంధ్యమని , బ్రహ్మసూత్రమని పిలుస్తారు.

శ్రావణ పౌర్ణమి నాడు ఉపాకర్మ ప్రత్యేకమైన విధి. ఇది వేదాధ్యయానికి సంబంధించినది. ప్రాచీన సంస్కృత నిఘంటువైన 'అమరకోశాన్ని' రచించిన అమరసింహుడు 'సంస్కార పూర్వం గ్రహణం స్యాదుపాకరణం శ్రుతేః' అన్నాడు. సంస్కారం అంటే ఉపనయనం , వేదాన్ని అధ్యయనం చేయడం 'ఉపాకరణం'. సంస్కారపూర్వకంగా వేదాధ్యయనం చేయడమే ఉపాకర్మ.

మహర్షులు మనకు విధించిన పదహారు సంస్కారాలలో ఉపనయనం ఒకటి. సంస్కారాలన్నింటిలో ఇది అత్యంత ప్రాముఖ్యమైనది. ఉపనయనం ద్వారా గురువు తన శిష్యునికి ప్రతిభా పాటవాలను , జ్ఞానాన్ని ఉపదేశించి ఉపదేశిస్తాడు. ఉపనయన సంస్కారం పొందినవారిని 'ద్విజులు' అని అంటారు. ఉపనయన సందర్భంలోనే యజ్ఞోపవీతాన్ని ధరింపజేస్తారు. ఎడమ భుజంపైనుండి ధరిస్తారు కాబట్టి దీనిని ఉపవీతమంటారని అమరకోశం చెబుతుంది. ఉపనయనం చేసుకుని జంధ్యాన్ని వేసుకున్న వ్యక్తి త్రికాల సంధ్యావందనం చేయుటకు , గాయత్రీపూజ చేయుటకు , ఇతర పూజలు చేయుచుటకు అర్హుడవుతాడు. యజ్ఞోపవీత ధారణకు అర్హులైనవారందరూ ఈ రోజు పాత జంధ్యమును తీసివేసి కొత్త జంధ్యమును (యజ్ఞోపవీతం) ధరించవలెను. 'సూచనాత్ బ్రహ్మతత్త్వస్య వేదతత్త్వస్య సూచనాత్ తత్సూత్రముపవీతత్వాత్ బ్రహ్మసూత్రమితి స్మృతమ్' బ్రహ్మతత్వాన్ని సూచించడానికి , వేద తత్వాన్ని సూచించడానికి బ్రహ్మసూత్రాన్ని (యజ్ఞోపవీతాన్ని) ధరించాలని ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి. అదే ఉపవీతము అంటే రక్షణ వస్త్రం. యజ్ఞోపవీతాన్ని , శిఖనూ తప్పనిసరిగా ధరించాలని స్మృతులు పేర్కొంటున్నాయి. అందుకే ద్విజులు అంటే రెండు జన్మలు కలిగినవారు అని , ఒకటి అమ్మ కడుపునుంచి పుట్టడం జన్మ అయితే , ఈ గాయత్రి దేవిని ఉపాసించి యజ్ఞోపవీతం ధరిండం ఆ తల్లి అనుగ్రహం పొందడం రెండవ జన్మ అన్నమాట.

ఋగ్వేదులైనవారు శ్రావణమాసంలో ఏ రోజు శ్రవణా నక్షత్రం ఉంటుందో ఆ రోజే ఆచరించాలి. యజుర్వేదులకు పౌర్ణమి ప్రధానం. వారు పౌర్ణమినాడు దీన్ని ఆచరిస్తారు. సామవేదులు మాత్రం హస్తా నక్షత్రము రోజున ఆచరించవలసి వుంటుంది. ఇలా అయా వేదాలు వారు వారికి నియమించిన తిథి నక్షత్రాలను బట్టి ఉపాకర్మను ఆచరిస్తారు. ఆదిదేవుడు , సర్వమంగళా (పార్వతీ)పతి , సర్వమంగళ కారకుడైన శివుడు కూడా మంగళం కలిగేందుకు ఉపవీతాన్ని ధరిస్తాడని యజుర్వేదంలోని 'నమో హరి కేశాయోపవీతినే పుష్టానాం పతయే నమః' అనే మంత్రం మనకు చెబుతోంది. యజ్ఞోపవీతం పరమ పవిత్రమైనది. అది ప్రజాపతి అయిన బ్రహ్మతో కలిసి పుట్టిందని , యజ్ఞోపవీతాన్ని నవతంతువులతో అనగా తొమ్మిది దారపు పోగులతో నిర్మించాలని , ఒక్కొక్క తంతువునకు ఒక్కొక్క దేవత ఉంటాడని స్మృతుల కథనం. మొదటి తంతువులో ఓంకారం , రెండవ తంతువులో అగ్నిదేవుడు , మూడవ తంతులో నాగదేవత , నాలుగవ తంతువులో సోమదేవత , ఐదవ తంతువులో పితృదేవతలు , ఆరవ తంతువులో బ్రహ్మదేవుడు , ఏడవ తంతువులవో వాయుదేవుడు , ఎనిమిదవ తంతువులో సూర్యుడు , తొమ్మిదవ తంతువులో మిగిలిన దేవతలూ ఉంటారు.

యజ్ఞోపవీతం తొంబైయారు కొలతలతో కూడి ఉండాలని వశిష్ఠస్మృతి ప్రమాణంగా తెలియజేసింది. నాలుగు వేదాల్లోనూ గాయత్రీ మంత్రం 24 అక్షరాలుగానే ఉపదేశించారు. ఆ మంత్రంలోని అక్షరాల సంఖ్యకు నాలుగింతలుగా అంటే తొంబై ఆరు తంతువులుగా యజ్ఞోపవీతాన్ని నిర్మించుకుని ధరించాలని ఉపదేశం. బ్రహ్మచారి ఒక యజ్ఞోపవీతాన్ని, గృహస్థుడు రెండు యజ్ఞోపవీతాలను, ఉత్తరీయానికి ప్రత్యామ్నాయంగా అదనంగా మరో యజ్ఞోపవీతాన్ని ధరించాలి. బాలురకు ఒంటి ముడి వున్న అంటే మూడు పోగుల జంధ్యాన్ని ధరింపజేస్తారు. ఈ మూడు పోగులు బ్రహ్మ , విష్ణు , మహేశ్వరులకు చిహ్నంగా చెప్తారు.

బ్రహ్మచారులు శ్రావణ పౌర్ణమినాడు నూతన యజ్ఞోపవీతాలు ధరించి వేదాధ్యయనం ప్రారంభిస్తారు. పూర్వం వేదాధ్యయనాన్ని ప్రారంభ దినంగా శ్రావణ పూర్ణిమను పరిగణించేవారు. వేద విద్యార్థులు , అధ్యాపకులు , గృహస్థులు నిత్య కర్మలు ముగించుకుని గాయత్రీ జపాలు చేస్తారు. ఈ రోజున తప్పనిసరిగా నూతన యజ్ఞోపవీతాలను ధరించాలి. జంధ్యాల పౌర్ణమిగా శ్రావణ పూర్ణిమ అలా ప్రసిద్ధి చెందింది.

ఈ రోజున మంత్రద్రష్టలైన సప్తఋషులను పూజించాలి. జంధ్యంలోని బ్రహ్మముడులను అరచేతిలో ఉంచుకుని గాయత్రీ జపం చేస్తే సకల శుభాలు చేకూరుతాయి. లిఉపాకర్మలోని విశేషంలి ఇది. ఇంతటి మహిమాన్వితమైన యజ్ఞోపవీతాన్ని మొట్టమొదటగా బ్రహ్మ తయారుచేశా డంటారు. అలా బ్రహ్మ తయారుచేసిన జంధ్యాన్ని శ్రీమన్నారాయణుడు ముప్పిరి పెట్టాడని , లయకారుకుడు సకల శుభకరుడైన రుద్రుడు ముడివేశాడని అంటారు.

# శ్రావణ వరలక్ష్మి వ్రత విధానం



శ్రావణమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించాలి. ఆ రోజున వీలుకాకపోతే తరువాత వచ్చే శుక్రవారాలలో కూడా ఈవ్రతాన్ని చేయవచ్చును.

**శ్రీ వరలక్ష్మి వ్రతానికి కావలసిన పూజ సామగ్రి**

పసుపు 100 గ్రాములు, కుంకుమ100 గ్రాములు. ఒక డబ్బ గంధం, విడిపూలు,పూల దండలు - 6, తమల పాకులు -30 వక్కలు, వంద గ్రాముల ఖర్జూరములు, 50 గ్రాముల అగరవత్తులు, కర్పూరము - 50 గ్రాములు, 30 రూపాయి నాణాలు, ఒక తెల్ల టవల్, జాకెట్ ముక్కలు, మామిడి ఆకులు, ఒక డజన్ అరటిపండ్లు, ఇతర ఐదు రకాల పండ్లు అమ్మవారి ఫొటో, కలశం, కొబ్బరి కాయలు, తెల్లదారము లేదా పసుపు రాసిన కంకణం 2, స్వీట్లు, బియ్యం 2 కిలోలు, కొద్దిగా పంచామృతం లేదా ఆవుపాలు, దీపాలు, గంట, హారతి ప్లేటు, స్పూన్స్, ట్రేలు, ఆవు నెయ్యి లేదా నువ్వుల నూనే, వత్తులు, అగ్గిపెట్టె, గ్లాసులు, బౌల్స్.

**వ్రత విధానం:** వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించే రోజున ఉదయాన్నే లేచి తలస్నానం చేసి ఇంటిని శుభ్రం చేసుకోవాలి. ఇంట్లోని పూజా మందిరంలో ఒక మండపాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఈ మండపంపై బియ్యపు పిండితో ముగ్గువేసి కలశం ఏర్పాటుచేసుకోవాలి. అమ్మవారి ఫొటో అమర్చుకోవాలి. పూజాసామగ్రిని అంతా సిద్ధం చేసుకోవాలి. తోరణాలు ముందుగానే సిద్ధం చేసుకునిఉంచాలి. అక్షతలు, పసుపు గణపతిని సిద్ధంగా ఉంచుకోవాలి.

**కావలసినవి** : పసుపు, కుంకుమ, వాయనం ఇవ్వడానికి అవసరమైన వస్తువులు, ఎర్రటి రవికె వస్త్రం, గంధము, పూలు, పండ్లు, ఆకులు, వక్కలు,కంకణం కట్టుకోవడానికి దారం, టెంకాయలు, దీపపు కుందులు, ఐదు వత్తులతో హారతి ఇవ్వడానికి అవసరమైన పంచహారతి దీపారాధనకునెయ్యి, కర్పూరం, అగరువత్తులు, బియ్యం,శనగలు మొదలైనవి.

**కంకణం ఎలా తయారుచేసుకోవాలి:** తెల్లటి దారాన్ని ఐదు లేక తొమ్మిది పోగులు తీసుకుని దానికి పసుపురాసుకోవాలి. ఆ దారానికి ఐదు లేక తొమ్మిది పూలు కట్టి ముడులు వేయాలి. అంటే ఐదు లేక తొమ్మిది పోగుల దారాన్ని ఉపయోగించి ఐదు లేక తొమ్మిదో పువ్వులతో ఐదులేక తొమ్మిది ముడులతో తోరాలను తయారు చేసుకుని పీఠం వద్ద ఉంచి పుష్పాలు, పసుపు, కుంకుమ, అక్షతలు వేసి,కంకణాన్ని పూజించి ఉంచుకోవాలి.ఆ విధంగా కంకణాన్ని తయారు చేసుకున్న తరువాత పూజకు సిద్ధంకావాలి.

**శ్రీ గురుభ్యోన్నమః**

**శ్లో॥ అగమార్థంతు దేవానాం, గమనార్థంతు రాక్షసాం కుర్యా ద్ఘంటారావం తత్ర, దేవతాహ్వాన లాంఛనం॥**

**(ఈ శ్లోకము చెప్పుచూ గంట వాయించ వలెను)**

**శ్లో ॥ఓం శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్॥**

**ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోప శాన్తయే॥**

**(పవిత్రులగుటకు ఈ క్రింది మంత్రముతో 3 సార్లు తలపై నీరు చల్లుకోవలెను)**

**అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాం గతోపివా ।**
**యస్మరేత్పుణ్డరీకాక్షం సబాహ్యభ్యన్తర శుచిః**
**పుణ్డరీకాక్ష । పుణ్డరీకాక్ష । పుణ్డరీకాక్ష ।**

**ఆచమ్యం** : - 1. ఓం కేశవాయ నమః । (జలపానము చేయవలయును) నీరు చేతిలో పోసుకుని త్రాగాలి 2.ఓం నారాయణాయ నమః । (జలపానము చేయవలయును) 3.ఓం మాధవాయ నమః । ( జ ల ఎా న వ ు ు చేయవలయును) 4.ఓం గోవిందాయ నమః । (ఎడమ అరచేతి ప్రక్షాళనము) 5.ఓం విష్ణవే నమః । (కుడి అరచేతి ప్రక్షాళనము) 6ఓం మధుసూదనాయ నమః (బొటన వేలితో ఎడమ నుండి కుడికి పై పెదవి తడుపుట) 7 ఓం త్రివిక్రమాయ నమః । (బొటన వేలితో ఎడమ నుండి కుడి కింది పెదవి తడుపుట) 8. ఓం వామనాయ నమః । (శిరమున జలము ప్రోక్షించుకొనుట) 9. ఓం శ్రీధరాయ నమః । (శిరమున జలము ప్రోక్షించుకొనుట) 10. ఓం హృషీకేశాయ నమః । (ఎడమ అరచేతి పై జలము ప్రోక్షించుకొనుట) 11. ఓం పద్మనాభాయ నమః । (రెండు పాదముల పై జలము ప్రోక్షించుకొనుట) 12. ఓం దామోదరాయ నమః । (శిరమున పై మార్జనము ) 13. ఓం సంకర్షణాయ నమః । (పది వ్రేళ్ళు మడిచి మొదళ్లతో గడ్డము స్పృశించుట) 14. ఓం వాసుదేవాయ నమః । (ఎడమ ముక్కు) 15. ఓం ప్రద్యుమ్నాయ నమః । (కుడి ముక్కు) 16. ఓం అనిరుద్ధాయనః । (ఎడమ కన్ను) 17. ఓం పురుషోత్తమాయ నమః । (కుడి కన్ను) 18. ఓం అధోక్షజాయ నమః । (ఎడమ చెవి) 19. ఓం నారసింహాయ నమః । (కుడి చెవిని బొటనవ్రేలు, ఉంగరపు వ్రేళ్లతో స్పృశించుట) 20. ఓం అచ్యుతాయ నమః । (నాభిని బొటన వ్రేలు, చిటికెన వ్రేళ్లతో స్పృశించుట) 21. ఓం జనార్ధనాయ నమః (అరచేతిని హృదయమునకు ఆనించ వలయును) 22. ఓం ఉపేంద్రాయనమః । (కరాగ్రముతో శిరస్సును తాకవలయును) 23. ఓం హరయే నమః । (ఎడమ భుజమును తాకవలయును) 24. ఓం శ్రీ కృష్ణ పరబ్రహ్మణే నమః । (కుడి భుజమును తాకవలయును)

ఉత్తిష్ఠన్తు భూతపిశాచాః ఏతే భూమిభారకాః ।ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మసమారభే ॥

(జలమును చేతివ్రేళ్ల చివర నుండి క్రిందికి విడువవలెను.) అక్షితలు వెనుక చల్లుకొన వలయును. కుడిచేతిలో నాసిక (ముక్కు) పట్టుకుని - ఓం భూః। ఓం భువః। ఓం సువః। ఓం మహః। ఓం జనః। ఓం తపః। ఓగ్ం సత్యం। ఓం తత్సవితుర్వరేణ్యం । ఓం భర్గోదేవస్యధీమహిః ధియోయోనః ప్రచోదయాత్। ఓ మాపో జ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్. (గాలిని పీల్చి విడువ వలెను) మమ । ఉపాత్త దురితక్షయ ద్వారా, శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం, శుభే శోభన ముహూర్తే శ్రీ మహావిష్ణో రాజ్ఞయా । ప్రవర్తమానస్య । ఆద్యబ్రహ్మణ ః ॥ ద్వితీయ పరార్థే శ్వేత వరాహకల్పే వైవస్వతమన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూ ద్వీపే భరత వర్షే భరత ఖండే , మేరో దక్షిణ దిగ్భాగే, శ్రీ శైలస్య ఈశాన్య ప్రదేశే, కృష్ణ/గంగ మధ్యదేశే, స్వగృహే, సమస్త దేవతా గోబ్రాహ్మణ గురుచరణ సన్నిధౌ, అ స్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన శ్రీ శుభకృత్ నామ సంవత్సరే, దక్షిణాయనే, వర్షఋతువే, శ్రావణమాసే, శుక్లపక్షే, అష్టమ్య తిథో శుక్రవాసరే, స్వాతి నక్షత్ర యుక్త శుభయోగే, శుభకరణే , ఏవంగుణవిశేష విశిష్టాయాం శుభతిదౌ శ్రీమతి పేరు, గోత్రము, చెప్పవలయును. నామధేయవతి అస్మాకం సహకుటుంబానాం,యజమానస్య: క్షేమ, స్థైర్య, ధైర్య, విజయ, అభయ, ఆయురారోగ్య, ఐశ్వర్యాభివృధ్యర్థం, ధర్మార్థ, కామ, మోక్ష, చతుర్విధ, ఫల పురుషార్థ సిద్ధ్యర్థం, సర్వాభీష్ట ఫల సిద్ధ్యర్థం, సత్సంతాన, సౌభాగ్య శుభఫలా వాప్త్యర్థం శ్రీ వరలక్ష్మి దేవతా ముద్దిశ్య శ్రీ మహాలక్ష్మీ దేవతా ప్రీత్యర్థం భవిష్యదుత్తరపురాణ కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార శ్రీ మహాలక్ష్మీ పూజాం కరిష్యే. తదంగత్వేన కలశ పూజాం కరిష్యే.

**గణపతి పూజ:-**

అదౌ నిర్విఘ్నేన వ్రత పరిసమాప్త్యర్థం గణపతి పూజాం కరిష్యే, వక్రతుండ మహాకాయ కోటి సూర్య సమప్రభ, నిర్విఘ్నం కురుమేదేవో సర్వ కార్యేషు సర్వదా? అగచ్ఛ వరసిద్ధ వినాయక, అంబికా ప్రియనందన, పూజాగృహాణ సుముఖ, నమస్తే గణనాయక గణపతిపై అక్షతలు చల్లాలి. యధాశక్తి షోడశోపచార పూజ చేయాలి.

ఓం సుముఖాయ నమః , ఓం ఏకదంతాయ నమః , ఓం కపిలాయ నమః , ఓం గజకర్ణికాయ నమః , ఓంలంబోదరాయ నమః , ఓం వికటాయ నమః, ఓం విఘ్నరాజాయ నమః, ఓం గణాధిపాయ నమః, ఓంధూమకేతవే నమః, ఓం వక్రతుండాయ నమః, ఓం గణాధ్యక్షాయ నమః, ఓం ఫాలచంద్రాయ నమః, ఓం గజాననాయ నమః, ఓం శూర్పకర్ణాయ నమః, ఓం హేరంబాయ నమః, ఓం స్కందపూర్వజాయనమః, ఓం శ్రీ మహాగణాధిపతయే నమః నానావిధ పరిమళపుత్ర పుష్పాణి సమర్పయామి అంటూస్వామిపై పుష్పాలు ఉంచాలి. ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ధూపం అఘ్రాపయామి ఓం శ్రీ మహాగణాధిపతయే నమః దీపం దర్శయామి. స్వామివారి ముందు పళ్ళుగానీ బెల్లాన్ని గానీ నైవేద్యంగా పెట్టాలి. ఓం భూర్భువస్సువః తత్సవితుర్వర్యేణ్యం, భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్!!

నీటిని నివేదన చుట్టూ జల్లుతూ ... సత్యం త్వర్తేన పరిషించామి, అమృతమస్తు, అమృతో పస్తరణమసి... ఓం ప్రాణాయ స్వాహా, ఓం ఆపానాయ స్వాహా, ఓంవ్యానాయస్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, ఓం బ్రహ్మణ్యే స్వాహాగుడ సహితఫల నివేదనం సమర్పయామి, మధ్యే మధ్యే పానీయం సమర్పయామి (నీటిని వదలాలి).

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః తాంబూలం సమర్పయామి, తాంబూలానంతరం అచమనంసమర్పయామి. (కర్పూరం వెలిగించి నీరాజనం ఇవ్వాలి) ఓం శ్రీ మహాగణాధిపతయే నమః కర్పూర నీరాజనం సమర్పయామి నీరాజనానంతరం ఆచమనీయం సమర్పయామి! అనేన మాయా చరిత గణపతి అర్చనేన భగవతః సర్వాత్మకః శ్రీ గణపతిర్దేవతా సుప్రీత సుప్రసన్న వరదాభవతు! మమ యిష్టకామ్యార్థ సిద్ధిరస్తు!!

వినాయకునికి నమస్కరించి పూజ చేసిన అక్షతలు తలమీద వేసుకోవాలి.ఈ విధంగా మహాగణపతి పూజను ముగించిన అనంతరం వరలక్ష్మి వ్రతాన్ని ప్రారంభించాలి.

**కలశపూజ:** కలశస్య ముఖే విష్ణు కంఠే రుద్రసమాశ్రితాః మూలేతత్ర స్థితో బ్రహ్మ మధ్యే మాతృగణ: స్థితాః కుక్షౌతుస్సాగరస్సర్వే సప్తద్వీపా వసుంధరా. ఋగ్వేదోథ యజుర్వేదో స్సామవేదో అధర్వణః అంగైశ్చ స్సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితాః అయాంతు గణపతి పూజార్థం దురితక్షయకారకాః గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతి నర్మదే సింధూ కావేరి జలేస్మిన్ సన్నిధింకురు అంటూ శ్లోకాన్ని చదివి కలశంలోని నీటిని పుష్పంతో ముంచి భగవంతుడిపైన పూజాద్రవ్యాలపైన పూజ చేస్తున్నవారు తలపైన చల్లుకోవాలి.

**అధాంగపూజ:-** పువ్వులు లేదా అక్షతలతో కలశానికి పూజ చేయాలి. చంచలాయై నమః - పాదౌ పూజయామి, చపలాయై నమః - జానునీ పూజయామి, పీతాంబరాయైనమః - ఉరుం పూజయామి, మలవాసిన్యైనమః - కటిం పూజయామి, పద్మాలయాయైనమః -నాభిం పూజయామి, మదనమాత్రేనమః - స్తనౌ పూజయామి, కంబుకంఠ్యై నమః- కంఠంపూజయామి, సుముఖాయైనమః - ముఖంపూజయామి, సునేత్రాయైనమః - నేత్రౌపూజయామి, రమాయైనమః - కర్ణౌ పూజయామి, కమలాయైనమః - శిరః పూజయామి, శ్రీవరలక్ష్మ్యైనమః - సర్వాణ్యంగాని పూజయామి.

(ఆ తరువాత పుష్పాలతో అమ్మవారిని అష్టోత్తర శతనామాలతో పూజించాలి)

**శ్రీ వరలక్ష్మి అష్టోత్తర శతనామావళి** :- ఓం ప్రకృత్యై నమః ఓం వికృత్యై నమః ఓం విద్యాయై నమః ఓం సర్వభూత హితప్రదాయై నమః ఓం శ్రద్ధాయ్యై నమః ఓం విభూత్యై నమః ఓం సురభ్యై నమః ఓంపరమాత్మికాయై నమః ఓం వాచ్యై నమః ఓం పద్మాలయాయై నమః ఓం శుచయే నమః ఓంస్వాహాయై నమః ఓం స్వధాయ్యై నమః ఓం సుధాయై నమః ఓం ధన్యాయై నమః ఓంహిరణ్మయై నమః ఓం లక్ష్మ్యై నమః ఓం నిత్యపుష్టాయై నమః ఓం విభావర్యైనమః ఓం అదిత్యై నమః ఓం దిత్యై నమః ఓం దీప్తాయ్యై నమః ఓం రమాయ్యై నమః ఓం వసుధాయై నమః ఓం వసుధారిణ్యై నమః ఓం కమలాయ్యై నమః ఓం కాంతాయై నమః ఓంకామాక్ష్యై నమః ఓం క్రోధ సంభవాయై నమః ఓం అనుగ్రహ ప్రదాయై నమః ఓంబుద్ధ్యై నమః ఓం అనఘాయై నమః ఓం హరివల్లభాయై నమః ఓం అశోకాయై నమః ఓంఅమృతాయై నమః ఓం దీపాయై నమః ఓం తుష్టయే నమః ఓం విష్ణుపత్న్యై నమః ఓంలోకశోకవినాశిన్యై నమః ఓం ధర్మనిలయాయై నమః ఓం కరుణాయ్యై నమః ఓంలోకమాత్రే నమః ఓం పద్మప్రియాయై నమః ఓం పద్మహస్తాయ్యై నమః ఓంపద్మాక్ష్యై నమః ఓం పద్మసుందర్యై నమః ఓం పద్మోద్భవాయ్యై నమః ఓంపద్మముఖియై నమః ఓం పద్మనాభప్రియాయై నమః ఓం రమాయ్యై నమః ఓంపద్మమాలాధరాయై నమః ఓం దేవ్యై నమః ఓం పద్మిన్యై నమః ఓం పద్మ గంధిన్యైనమః ఓం పుణ్యగంధాయై నమః ఓం సుప్రసన్నాయై నమః ఓం ప్రసాదాభిముఖీయై నమః ఓం ప్రభాయ్యై నమః ఓం చంద్రవదనాయై నమః ఓం చంద్రాయ్యై నమః ఓంచంద్రసహొదర్యై నమః ఓం చతుర్భుజాయై నమః ఓం చంద్ర రూపాయై నమః ఓంఇందిరాయై నమః ఓం ఇందుశీతలాయై నమః ఓం ఆహ్లాదజనన్యై నమః ఓం పుష్ట్యైనమః ఓం శివాయై నమః ఓం శివకర్యై నమః ఓం సత్యై నమః ఓం విమలాయై నమః ఓం విశ్వజనన్యై నమః ఓం దారిద్ర నాశిన్యై నమః ఓం ప్రీతా పుష్కరిణ్యైనమః ఓం శాంత్యై నమః ఓం శుక్లమాలాంబరాయై నమః ఓం శ్రియై నమః ఓంభాస్కర్యై నమః ఓం బిల్వ నిలయాయ్యై నమః ఓం వరారోహాయై నమః ఓం యశస్విన్యైనమః ఓం వసుంధరాయై నమః ఓం ఉదారాంగాయై నమః ఓం హరిణ్యై నమః ఓంహేమమాలిన్యై నమః ఓం ధనధాన్యకర్యై నమః ఓం సిద్ధ్యై నమః ఓం త్రైణసౌమ్యాయై నమః ఓం శుభప్రదాయై నమః ఓం నృపవేశగతానందాయై నమః ఓంవరలక్ష్యై నమః ఓం వసుప్రదాయై నమః ఓం శుభాయ్యై నమః ఓంహిరణ్యప్రాకారాయై నమః ఓం సముద్రతనయాయై నమః ఓం జయాయ్యై నమః ఓంమంగళాదేవ్యై నమః ఓం విష్ణువక్షస్థల స్థితాయై నమః ఓం ప్రసన్నాక్ష్యైనమః ఓం నారాయణసీమాశ్రితాయై నమః ఓం దారిద్ర ధ్వంసిన్యై నమః ఓంసర్వోపద్రవ వారిణ్యై నమః ఓం నవదుర్గాయ్యై నమః ఓం మహాకాళ్యై నమః ఓంబ్రహ్మవిష్ణుశివాత్మికాయ్యై నమః ఓం త్రికాలజ్ఞానసంపన్నాయ్యై నమః ఓంభువనేశ్వర్యై నమః

**కంకణపూజ :-**

కంకణాన్ని అమ్మవారి వద్ద పెట్టి అక్షతలతో ఈ క్రింది విధంగా పూజ చేయాలి. కమలాయ్యైనమః - ప్రథమగ్రంథిం పూజయామి, రమాయ్యైనమః - ద్వితీయ గ్రంథింపూజయామి, లోకమాత్రేనమః - తృతీయ గ్రంథింపూజయామి, విశ్వజనన్యైనమః - చతుర్థగ్రంథింపూజయామి, మహాలక్ష్మ్యై నమః - పంచమగ్రంథిం పూజయామి, క్షీరాబ్ది తనయాయ్యై నమః - షష్ఠమ గ్రంథిం పూజయామి, విశ్వసాక్షిణ్యై నమః - సప్తమగ్రంథిం పూజయామి, చంద్రసోదర్యైనమః - అష్టమగ్రంథిం పూజయామి, శ్రీ వరలక్ష్మ్యయ్యై నమః - నవమగ్రంథిం పూజయామి. ఈ కింది శ్లోకాలు చదువుతూ తోరం కట్టుకోవాలి బధ్నామి దక్షిణేహస్తే నవసూత్రం శుభప్రదం పుత్రపౌత్రాభివృద్ధించ మమ సౌభాగ్యం దేహిమే రమే వ్రత.

**కథా ప్రారంభం** : శౌనకాది మహర్షులను ఉద్దేశించి సూత మహాముని ఇలా చెప్పారు. మునులారా! స్త్రీలకు సౌభాగ్యదాయకమైన వ్రతమును ఒక దానిని పరమ శివుడు పార్వతికిచెప్పారు. లోకోపకారం కోరి ఆ వ్రతాన్ని గురించి మీకు తెలియజేస్తాను.శ్రద్ధగా వినండి.

పరమేశ్వరుడు ఒకనాడు తన భస్మసింహాసనముపై కూర్చుని ఉండగా నారదమహర్షి ఇంద్రాది దిక్పాలకులు స్తుతి స్తోత్రములతో పరమశివుడ్ని కీర్తిస్తు న్నారు.

అమహత్తర ఆనంద సమయంలో పార్వతీదేవి పరమేశ్వరుడ్ని ఉద్దేశించి నాథా! స్త్రీలు సర్వ సౌఖ్యములు పొంది పుత్ర పౌత్రాభివృద్ధిగా తరించుటకు తగిన వ్రతం ఒకదానిని చెప్పండి అని అడిగింది. అందుకా త్రినేత్రుడు దేవీ! నీవు కోరిన విధంగా స్త్రీలకు సకల శుభాలు కలిగించే వ్రతం ఒకటి ఉన్నది.అది వరలక్ష్మీవ్రతం.దానిని శ్రావణమాసంలో రెండవ శుక్రవారం నాడు ఆచరించాలని చెప్పాడు.

అప్పుడు పార్వతీదేవి...దేవా! ఈ వరలక్ష్మి వ్రతాన్ని ఆదిదేవతలు ఎవరుచేశారు?ఈ వ్రతాన్ని ఎలా చేయాలో వివరంగా చెప్పండని కోరింది.కాత్యాయనీ...పూర్వకాలంలో మగధ దేశంలో కుండినము అనే పట్టణం ఒకటి ఉండేది. ఆపట్టణం బంగారు కుడ్యములతో రమణీయంగా ఉండేది. ఆ పట్టణంలో చారుమతి అనే ఒకబ్రాహ్మణ స్త్రీ ఉండేది. ఆమె సుగుణవతి. వినయ విధేయతలు, భక్తిగౌరవాలు గలయోగ్యురాలు. ప్రతిరోజూ ప్రాతఃకాలాన నిద్రలేచి భర్త పాదాలకు నమస్కరించు కునిప్రాతఃకాల గృహకృత్యాలు పూర్తిచేసుకుని అత్తమామలను సేవించు కుని మితంగాసంభాషిస్తూ జీవిస్తూ ఉండేది.

**వరలక్ష్మి సాక్షాత్కారం** : వరలక్ష్మి వ్రతానికి ఆదిదేవతయైన వరలక్ష్మీదేవి ఒకనాటి రాత్రి సమయంలో చారుమతికి కలలో సాక్షాత్కరించింది. ఓ చారుమతీ...ఈ శ్రావణపౌర్ణమి నాటికి ముందువచ్చే శుక్రవారం నాడు నన్ను పూజించు. నీవు కోరిన వరాలు, కానుకలనుఇస్తానని చెప్పి అంతర్ధానమైంది. చారుమతి సంతోషించి. "హే జననీ! నీకృపా కటాక్షములు కలిగినవారు ధన్యులు. వారు సంపన్నులుగా, విద్వాంసులుగా మన్ననలు పొందుతారు. ఓ పావనీ! నా పూర్వజన్మ సుకృతం వల్ల నీ దర్శనం నాకు కలిగింది అని పరిపరివిధాల వరలక్ష్మీదేవిని స్తుతించింది.

అంతలోనే చారుమతి మేల్కొని అదంతా కలగా గుర్తించి తన కలను భర్తకు అత్తమామలకు తెలిజేసింది. వారు చాలా సంతోషించి చారుమతిని వరలక్ష్మీవ్రతాన్ని చేసుకోమని చెప్పారు. ఊరిలోని ముత్తైదువలు చారుమతి కలను గురించివిని వారు కూడా పౌర్ణమి ముందు రాబోయే శ్రావణ శుక్రవారం కోసం ఎదురుచూచూడసాగారు.శ్రావణ శుక్రవారం రోజున పట్టణంలోని స్త్రీలందరూ ఉదయాన్నే లేచి తలస్నానం చేసి పట్టువస్త్రాలు ధరించి చారుమతి గృహానికి చేరుకున్నారు.

చారుమతి తన గృహంలో మండపం ఏర్పాటు చేసి ఆ మండపంపై బియ్యంపోసి పంచ పల్లవాలైన రావి, జువ్వి, మర్రి, మామిడి, ఉత్తరేణి మొదలైన ఆకులతో కలశం ఏర్పాటు చేసి వరలక్ష్మీదేవిని సంకల్ప విధులతో

**సర్వమాంగళ మాంగళ్యే శివే సర్వార్థసాధికే**
**శరణ్యే త్రయంబకే దేవీ నారాయణి నమోస్తుతే !!**

అంటూ ఆహ్వానించి ప్రతిష్టించింది.

అమ్మవారిని షోడశోపచారాలతో పూజించారు. భక్ష్య, భోజ్యాలను నివేదించారు. తొమ్మిది పోగుల కంకణాన్ని చేతికి కట్టుకున్నారు.ప్రదక్షిణ నమస్కారాలు చేశారు.

మొదటి ప్రదక్షిణ చేయగానే కాలి గజ్జెలు ఘల్లు ఘల్లున మ్రోగాయి. రెండవ ప్రదక్షిణ చేయగానే చేతులకు నవరత్న ఖచిత కంకణాలు ధగధగా మెరవసాగాయి.మూడవ ప్రదక్షిణ చేయగా అందరూ సర్వా భరణ భూషితులయ్యారు. వారు చేసిన వరలక్ష్మి వ్రతం ఫలితంగా చారుమతి గృహంతో పాటు ఆపట్టణంలో ఇతర స్త్రీల ఇళ్లు కూడా ధన, కనక, వస్తు వాహనాలతో నిండిపోయాయి.అయా స్త్రీల ఇళ్ల నుండి గజతరగరథ వాహనములతో వచ్చి వారిని ఇళ్లకుతీసుకెళ్లారు.

వారంతా మార్గమధ్యంలో చారుమతిని ఎంతగానో పొగుడుతూ ఆమెకు వరలక్ష్మి దేవి కలలో సాక్షాత్కరించి అనుగ్రహించగా ఆమె వరలక్ష్మి వ్రతంతో మనల్ని కూడా భాగ్యవంతులను చేసిందని ప్రశంసించారు.

వారంతా ప్రతీ సంవత్సరం వరలక్ష్మి వ్రతం చేసి సకల సౌభాగ్యాలతో సిరిసంపదలు కలిగి సుఖ జీవనంతో గడిపి ముక్తిని పొందారు.

మునులారా శివుడు పార్వతికి ఉపదేశించిన ఈ వరలక్ష్మీవ్రత విధానాన్ని సవివరంగా మీకు వివరించాను. ఈ కథ విన్నాను ఈ వ్రతం చేసినను ఈ వ్రతం చేసినప్పుడు చూసినా కూడా సకల సౌభాగ్యాలు, సిరిసంపదలు, ఆయురారోగ్యైశ్వర్యాలు కలిగుతాయని సూత మహాముని శౌనకాది మహర్షులకు చెప్పారు.ఈ కథ విని అక్షతలు శిరసుపై వేసుకోవాలి. ఆ తరువాత ముత్తైదువులకు తాంబూలాలు పసుపు బొట్టు ఇవ్వాలి. అందరికీ తీర్థప్రసాదాలు ఇచ్చి పూజ చేసిన వారు కూడా తీర్థ ప్రసాదాలు తీసుకోవాలి.అమ్మవారికి పెట్టిన నైవేద్యాన్ని తినేయాలి,రాత్రి ఉపవాసం ఉండాలి.

భక్తితో వేడుకొంటే వరాలందించే తల్లి వరలక్ష్మి దేవి. ఈ వ్రతాన్నిఆచరించడానికి ఏ నిష్ఠలు, నియమాలు, మడులు అవసరం లేదు. నిశ్చలమైన భక్తి, ఏకాగ్రచిత్తం ఉంటే చాలు. వరలక్ష్మీవ్రతం ఎంతో మంగళకరమైంది. ఈ వ్రతాన్నిచేయడంవల్ల లక్ష్మీదేవి కృప కలిగి సకల శుభాలుకలుగుతాయి.సంపదలంటే కేవలం ధనం మాత్రమేకాదు. ధాన్య సంపద, పశు సంపద, గుణ సంపద, జ్ఞాన సంపద మొదలైనవి ఎన్నో ఉన్నాయి. 'వర' అంటే శ్రేష్ఠమైన అర్థం కూడా ఉంది.


పంచాంగకర్త.
బ్రహ్మ శ్రీ బాణాల శివసూర్య బాస్కరదుర్గావర ప్రసాదాచార్యులు సిద్ధాంతి. జోతిష్యపండితులు.
మురమళ్ల.
తూ/గో/జిల్లా.. సెల్: 9908781266



వరలక్ష్మీవ్రతం నాడు అమ్మవారికి నివేదనగా తొమ్మిది రకాల నైవేద్యాలు వరలక్ష్మీ వ్రతం నాడు అమ్మవారికి నైవేద్యం పెట్టడానికి తొమ్మిది రకాల పిండివంటలు చేయాలని చెప్తుంటారు. ముఖ్యంగా చాలా మంది అమ్మవారికి గారెలు, బూరెలు, పూర్ణాలు, పరమాన్నం, పులిహోర, బొబ్బట్లు, చలిమిడి, వడపప్పు, శనగలు నైవేద్యంగా నివేదిస్తారు. తొమ్మిది రకాల వంటలు చేయలేని వాళ్ళు తమకుచేతనైన రకాలు నైవేద్యంగా చేసుకోవచ్చని కూడా పెద్దలు చెప్తారు .అయితే అత్యంత భక్తి భావనతో అమ్మవారిని పూజించడమే ప్రధానమని హిందూ ధర్మ శాస్త్రాలు చెబుతున్నాయి.

# క్యారెట్ ఎక్కువగా తింటే.. ఎముకలు బలహీనమవుతాయి

మనం చురుకుగా కదలటానికి, తేలికగా ఉండటానికి ఎముకలు స్ట్రాంగ్‌గా ఉండటం చాలా అవసరం. అఖరికి.. నిటారుగా నిలబడాలన్నా.. ఎముకలు బలంగా ఉండాలి. ఎముకలు బలహీనపడితే ఏ పని చేయాడానికీ శరీరం సహకరించదు, శరీరం బలహీనంగా మారుతుంది. ప్రస్తుత కాలంలో చెడు ఆహార అలవాట్లు, జీవనశైలి మార్పుల కారణంగా.. ఎముక సంబంధిత సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. వెన్నునొప్పి, కాళ్ల నొప్పులు, మణికట్టు నొప్పి, వేళ్ల నొప్పులు.. వంటి సమస్యలతో చాలా మంది బాధపడుతున్నారు. బిజీబీజీ లైఫ్‌స్టైల్‌లో చాలా మంది జంక్ ఫుడ్‌కు అలవాటు పుడుతున్నారు. అయితే, ఈ ఆహారం ఎముకల ఆరోగ్యాన్ని, రోగనిరోధక శక్తిని దెబ్బ తీస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. మనం రోజూ తీసుకునే కొన్ని ఆహార పదార్థాలు, కొన్ని అలవాట్ల కారణంగా ఎముకలు బలహీన పడే అవకాశం ఉందని మేడిబడ్డి, మెడికల్ ఆపరేషన్స్ హెడ్, డా. గౌరీ కులకర్ణి అన్నారు. తాజా పండ్లు, కూరగాయలు, తక్కువ కొవ్వు ఉన్న పాల ఉత్పత్తులు డైట్‌లో చేర్చుకుంటూ.. ప్రాసెస్డ్ ఆహారాన్ని దూరంగా ఉంచితే ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అంటున్నారు. ఎముకల ఆరోగ్యాన్ని గుల్ల చేసే కొన్ని ఆహార పదార్థాల గురించి వివరించారు.

**ఉప్పు తగ్గించండి..** ఉప్పు (సోడియం), చక్కెర ఎక్కువగా తీసుకుంటే ఎముకలు బలహీనంగా మారతాయి. ఉప్పు ఎక్కువగా తీసుకుంటే, శరీరంలో సోడియం శాతం పెరుగుతుంది. సోడియం స్థాయిలు పెరిగితే, కాల్షియం విసర్జన తీవ్రమవుతుంది. ఎముక గట్టిగా ఉండాలంటే అందులో ఉండాల్సిన పదార్థాలూ, ఖనిజ లవణాలన్నీ కూరి కూరి నిండి ఉన్నట్లుగా ఉండాలి. ఎముకలో కాల్షియం తక్కువగా ఉంటే అది పెళుసుగా మారిపోతుంది. పెళుసుగా ఉన్న ఎముకలు త్వరగా విరిగిపోతాయి. అదేవిధంగా, డీప్-ఫ్రైడ్ స్నాక్స్ ఎక్కువగా తీసుకుంటే ఎముక ఆరోగ్యానికి హాని చేస్తాయి.

**కెఫిన్ తగ్గించండి..** ఆల్కహాల్, కెఫిన్ పానీయాలను తాగడం తగ్గించండి. ఆల్కహాల్ కాల్షియంను నిరోధిస్తుంది. ఆల్కహాల్ కారణంగా, శరీరం ఆహారంలోని మినరల్స్, పోషకాలు గ్రహించలేదు. కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగినా ఎముకల ఆరోగ్యానికి హాని జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. వీటిలో కార్బోనేటేడ్, ఫిజ్ ఉంటుంది. వీటి వల్ల శరీరంలో నుంచి పెద్ద మొత్తంలో కాల్షియం వెళ్లిపోతుంది. దీనివల్ల ఎముకల బలహీనపడతాయి. అస్పర్టమే అనే ఆర్టిఫిషియల్ స్వీట్నర్ ఎక్కువగా వాడితే ఆందోళన, డిప్రెషన్, కండరాల తిమ్మిరి, ఎముకలు బలహీన పడే అవకాశం ఉంది. మాంసాహారం ఎక్కువగా తీసుకున్నా ఎముకులు కాల్షయం కోల్పోయే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.

**క్యారెట్ ఎక్కువగా తిన్నా..** మనకు ఆరోగ్యానికి మేలు చేసే కొన్ని ఆహార పదార్థల వల్ల కూడా.. ఎముకలు బలహీనపడే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఎక్కువగా తింటే.. ఎముకల ఆరోగ్యంపై పడుతుందని అంటున్నారు. వాటిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది క్యారెట్. క్యారెట్‌లో విటమిన్ ఏ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎక్కువగా తింటే ఎముకల బలహీనపడతాయి. నూనె పదార్థాలు ఎక్కువగా తీసుకున్న ఎముకల ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని నిపుణులు అంటున్నారు.

**లో- క్యాలరీ ఫుడ్..** ఇటీవలి కాలంలో డైట్ పేరుతో చాలా మంది లో-క్యాలరీ ఫుడ్ తీసుకుంటున్నారు. అధిక బరువుతో ఉన్న వాళ్లకు ఇది మేలు చేస్తుందేమో కానీ, మిగతా వాళ్లలో ఎముకల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. లో-క్యాలరీ ఫుడ్ తింటే మెటబాలిజం రేటు తగ్గి, ఆకలి పెరిగి, కండరాలు బలహీనమవుతాయి. ఇది ఎముకల ఆరోగ్యం కూడా క్షీణిస్తుంది. సగటున రోజుకు



వెయ్యి క్యాలరీలకన్నా తక్కువ ఆహారం తీసుకుంటే ఎముకల సాంద్రత తగ్గుతుంది.

**ఇవి తీసుకోండి..** ఎముకల్ని బలంగా ఉంచడంలో విటమిన్-డి, విటమిన్ కెలు కీలకపాత్ర పోషిస్తాయి. శరీరం క్యాల్షియంను గ్రహించడంలో విటమిన్-డి సహాయపడుతుంది. విటమిన్-డి లోపిస్తే ఎముకలు సాంద్రత తగ్గి, బలహీనమవుతాయి. కొత్త ఎముకలు ఏర్పడటంలో విటమిన్-కె2 తోడ్పడుతుంది. రోజుకు కనీసం 20 నిమిషాలు ఉదయపు ఎండలో ఉంటే సరిపడా విటమిన్ డీ లభిస్తుంది. దీనితోపాటు విటమిన్ డీ లభించే చేపలు, నారింజ, పాలు, యోగర్ట్, కోడిగుడ్లు, లివర్, చికెన్ వంటి ఆహార పదార్థాలు మీ డైట్‌లో చేర్చుకోండి. విటమిన్ కె లభించే ఆకు కూరలు, బ్రొకోలి, గ్రీన్ బీన్స్, చికెన్, కివి, బఠాణీ, క్రీమ్, వెన్న, అవకాడో వంటి ఆహార పదార్థాలు తీసుకోండి.

ప్రొటిన్ తీసుకోండి..

మన శరీరం సగం ప్రొటీన్‌తో తయారైందే. ఇది క్యాల్షియాన్ని గ్రహించుకోవటానికి తోడ్పడుతుంది. ఇలా ఎముకలు పెళుసుబారకుండా కాపాడుతుంది. అందువల్ల ఆహారంలో తగినంత ప్రొటీన్ ఉండేలా చూసుకోవటం మంచిది. పప్పులు, చేపలు, పీతలు, రొయ్యలు, మాంసం, చికెన్, పాల పదార్థాలతో ప్రొటీన్ బాగా లభిస్తుంది.

**వ్యాయామం..** క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు.



# ఈ జ్యూస్ రోజూ తాగితే.. కొలెస్ట్రాల్ కంట్రోల్‌లో ఉంటుంది..!

మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూర్చే పండ్లలో బత్తాయి పండు చాలా ముఖ్యమైంది. బత్తాయి సిట్రస్ కుటుంబానికి చెందిన పండు. బత్తాయి జ్యూస్‌ను చాలా మంది ఇష్టపడతారు. కొంత మంది బత్తాయి కాయలను ఒలుచుకుని కూడా తింటారు. బత్తాయిలో ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. దీనిలో యాసిడ్ కంటెంట్ తక్కువగా ఉంటుంది. ఒక బత్తాయి పండులో 50 ఎంజి వరకు విటమిన్ సి ఉంటుంది, ఇది రోజూవారీ మనకు కావలసిన విటమిన్ సీలో 22 శాతం. వైద్యులు, ఆరోగ్య నిపుణులు ప్రతిరోజూ బత్తాయి జ్యూస్ తాగాలని సిఫార్సు చేస్తారు.

**పోషకాలు ఎన్నో..** బత్తాయిలో విటమిన్ సీతోపాటు.. టమిన్-ఎ, కాల్షియం, కార్బోహైడ్రేట్లు, ఫాస్పరస్, పొటాషియం, ఫోలేట్స్ పుష్కలంగా ఉంటాయి. బత్తాయిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీట్యూమర్, యాంటీ డయాబెటిక్, యాంటీ అల్సర్ వంటి అనేక ఔషద గుణాలు ఉన్నాయి.

బత్తాయి రోజూ తింటే ఆరోగ్యానికి మేలు చేస్తుందని ప్రముఖ పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా అన్నారు. బత్తయి ఆరోగ్య ప్రయోజనాలు, పోషక విలువల గురించి వివరిస్తూ ఇన్‌స్టా గ్రామ్ పోస్ట్ షేర్ చేశారు.

**క్యాన్సర్‌కు చెక్..** బత్తాయిలో ఉండే లిమోనాయిడ్స్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ప్రధానంగా లివర్ క్యాన్సర్, బ్రెస్ట్ , స్టొమక్ ట్యూమర్‌లు వచ్చే ప్రమాదం తగ్గుతుందని ఓ పరిశోధన వెల్లడించింది. బత్తాయిలో క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉన్నట్లు పేర్కొంది.

జీర్ణక్రియకు మంచిది..

బత్తాయిలో ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణ రసాలు, యాసిడ్స్, బైల్ రసాన్ని పెంచుతాయి. దీని వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అందువల్ల తీసుకున్న ఆహారం తొందరగా జీర్ణమవుతుంది. అంతే కాకుండా ఈ రసం తొందరగా జీర్ణమై రక్తంలో కలిసిపోతుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఇందులోని ఆమ్లాలు పేగుల్లోని విషపూరిత పదార్థాలను తొలగిస్తుంది.

**కొలెస్ట్రాల్ కరుగుతుంది..** అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడేవారు బత్తాయి తీసుకుంటే మంచిదని నిపుణులు చెబుతున్నారు. బత్తాయిలో యాంటీ-హైపర్లిపిడెమిక్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అధిక కొలెస్ట్రాల్-తగ్గించే గుణాలు బత్తాయిలో ఉన్నాయి. ప్రతీ రోజూ బత్తాయి జ్యూస్ తాగితే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి.

**చర్మానికి మంచిది..** బత్తాయిలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. విటమిన్ సీ కొల్లాజెన్ అనే ప్రొటీన్‌ను తయారు చేయడానికి అవసరం. కొల్లాజెన్ మీ చర్మాన్ని బిగుతుగా, బలంగా ఉంచుతుంది. దీనిలో ఉండే యాంటీఆక్సిడెంట్స్ వయస్సు సంబంధిత చర్మ మార్పులను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. బత్తాయి తీసుకుంటే.. ముఖంపై మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. బత్తాయిలో ఉండే.. యాంటీఆక్సిడెంట్, యాంటీబయాటిక్ లక్షణాలు చర్మాన్ని ఇన్ఫెక్షన్ నుంచి రక్షిస్తాయి.

# టమాటో ఫీవర్ లక్షణాలు

ఇప్పటికే దేశాన్ని కొవిడ్, మంకీపాక్స్‌లు కలవరపెడతుంటే.. మరో ప్రమాదకర వైరస్ ప్రజలను వణికిస్తోంది. కేరళలో కొత్త రకం వైరస్ కలకలం రేపుతోంది. అంతుచిక్కని టమాటో ఫీవర్ (%టశిఎఫశి టవజవతీ%) కారణంగా అనేక మంది చిన్నారులు ఆసుపత్రుల పాలవుతున్నారు. ఇప్పటివరకు కేరళలో 80 మందికి పైగా చిన్నారులకు టమాటో ఫ్లూ సోకినట్లు సమాచారం. ఇవన్నీ ఒక్క కొల్లం జిల్లాలోనే నమోదయ్యాయి. భారతదేశంలో మొత్తం కేసుల సంఖ్య 100కి చేరుకుంది.

టమాటో ఫీవర్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కర్నాటక ఆరోగ్య శాఖ మంత్రి కె. సుధాకర్ అన్నారు. ఈ వైరస్ విషయంలో అజాగ్రత్తగా ఉండొద్దని నిపుణులు చెబుతున్నారని, దీనిని నివారించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి కె. సుధాకర్ అన్నారు. టమాటో ఫీవర్ అంటే ఏమిటి, ఎలాంటి లాక్షణాలు ఉంటాయి, దానిని ఎలా నివారించాలో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవండి.

టమాటో ఫీవర్ అంటే..

టమాటో ఫీవర్ నే టమాటో ఫ్లూ అని కూడా పిలుస్తారు. టమాటో పీవర్‌ను చేతి, పాదం, నోటి వ్యాధి (%ఎఖీవీణ%) అని కూడా అంటున్నారు. ఇది ఒక వైరల్ ఇన్ఫెక్షన్. టమాటో ఫీవర్ కేసులు ఎక్కువగా ఐదేళ్ల లోపు పిల్లల్లోనే ఎక్కువగా నమోదవుతున్నాయి. అంతకంటే పెద్దపిల్లల్లోనూ, పెద్దవారిలోనూ చాలా చాలా అరుదుగా మాత్రమే సోకుతుంది. టమాటో ఫీవర్ వచ్చిన పిల్లల్లో చర్మంపై ఎర్రటి దద్దుర్లు, బొబ్బలు వస్తున్నాయి. చిన్నారులు డీహైడ్రేషన్‌తో పాటు చికాకుగా ఉంటుంది. ఇది టమాటో తింటే రాదు. అసలు టమాటోకు దీనికి సంబంధం లేదు. టమాటో ఫీవర్ అని పేరు రావడానికి ప్రధాన కారణం చర్మంపై వచ్చే బొబ్బలు ఎర్రగా గుండ్రంగా, టమాటో ఆకారంతో



ఉంటున్నాయి.

**లక్షణాలు..** టమాటో ఆకారంలో బొబ్బలు రావడం ఈ వ్యాధి ప్రాథమిక లక్షణం. దీంతో పాటు చికున్‌గున్యా తరహాలోనే అధిక జ్వరం, ఒళ్లు నొప్పులు, కీళ్ల వాపులు, అలసట కనిపిస్తాయి. ఒళ్లంతా దురద, డీహైడ్రేషన్, అలసట, కడుపులో కండరాలు పట్టేయడం, వికారం / వాంతులు, నీళ్లవిరేచనాలు, దగ్గు, ముక్కుకారుతుండటం, కొన్నిసార్లు కొంతమంది పిల్లల్లో ఒంటిపై మచ్చలతో పోలిస్తే... కాళ్లూ-చేతులపై ఉండే మచ్చల రంగు ఒకింత మారి ఉన్నట్లు అనిపిస్తుంటుంది.

# పూజలు చేసేటప్పుడు చెయ్యకూడని తప్పులు





చాలామంది ఇళ్లల్లో నిత్యం పూజలు చేస్తూ ఉంటారు. ఇక అటువంటి వారు పూజలు చేసే సమయంలో వారికి తెలియకుండానే కొన్ని చేయకూడని తప్పులు చేస్తారు. భగవంతుని పూజలో కొన్ని పవిత్రం కాని వస్తువులను ఉపయోగిస్తూ ఉంటారు. ఇవి అశుభానికి సంకేతమని సూచిస్తున్నారు వాస్తు శాస్త్ర నిపుణులు. అందువల్ల పూజ చేసేవారు ప్రతి ఒక్కరూ పూజా విధానం ఏ విధంగా ఉండాలి? ఏది పవిత్రమైంది? ఏ విధంగా పూజలు చేయాలి అనేది తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. పూజలో పూలు, నైవేద్యాలకు నియమం పూజలో పూలు, నైవేద్యాలకు నియమం మనం పూజ చేసే సమయంలో పూజకు ఉపయోగించే పూలు పొరబాటున క్రింద పడినా వాటిని పూజకు ఉపయోగించకూడదు. వాసన చూసిన పూలను కూడా పూజకు వాడకూడదు. ఎండిన పూలను పూజగదిలో ఉంచటం ఏ మాత్రం మంచిది కాదు. పూజ సమయంలో పెట్టే నైవేద్యాలలో ఒక దేవుడిని పూజించడానికి పెట్టిన నైవేద్యాన్ని, మరొక పూజలో నైవేద్యంగా ఉపయోగించకూడదు. కాబట్టి, ఏ దేవునికి ఏమి సమర్పించాలో తెలుసుకొని, ఆయా దేవుళ్లకు ప్రీతిపాత్రమైన నైవేద్యాలు పెడితే మంచిదని వాస్తు శాస్త్ర నిపుణులు చెబుతున్నారు. ఇక అంతే కాదు నైవేద్యాన్ని శుచి, శుభ్రతతో తయారు చేసినవి, ఎలాంటి ఎంగిలి లేనివి పెట్టాల్సిన అవసరం ఉందని చెప్తున్నారు. పూజలు చేసేముందు నోటితో అశుభమైన విషయాలను మాట్లాడకూడదు. అంతేకాదు ఎవరిపైనా అనుచిత వ్యాఖ్యలు చేయకూడదు. భగవంతుని పూజకు మంత్రాలు చదవడానికి ఉపయోగించే నోటిని కచ్చితంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వచ్చీ రాని మంత్రాలు చదవకూడదు. తప్పుగా మంత్రాలను చదివితే సానుకూల ఫలితాలు రావు. దుర్వాసనతో కూడిన నోటితో మంత్రాలను పఠించడం కూడా అశుభమైనదిగా పరిగణించబడుతుంది. పూజ చేసే ముందు నోటిలో ఎలాంటి పదార్థాన్ని నమలరాదు. ఇక పూజలు చేసేటప్పుడు కచ్చితంగా తల స్నానం చేయాలని సూచించబడింది. అపరిశుభ్రమైన జుట్టు మరియు నోటి దుర్వాసనతో పూజ చేయడం ఏ మాత్రం మంచిది కాదని చెబుతారు . పూజ కోసం చిరిగిన మరియు అపరిశుభ్రమైన బట్టలు ఎప్పుడూ ధరించకూడదు. చిరిగిన బట్టలు ధరించడం వల్ల పేదరికం వస్తుందని , దేవతలు నిరాశ చెందుతారని చెప్తారు. కాబట్టి, పూజ సమయంలో చక్కగా మరియు ఉతికిన బట్టలు ధరించాలి. కొత్త బట్టలు ధరించడం అత్యంత శుభప్రదంగా పరిగణించబడుతుంది. దీపాన్ని మరో దీపంతో వెలిగించకూడదు, దక్షిణానికి దీపం పెట్టకూడదు దీపాన్ని మరో దీపంతో వెలిగించకూడదు, దక్షిణానికి దీపం పెట్టకూడదు కరిగిన నెయ్యి లేదా ద్రవ చందనాన్ని ఏ దేవునికి సమర్పించవద్దని చెబుతారు. ఇక పూజలు చేస్తున్న సమయంలో ఒక దీపాన్ని మరొకటి ఉపయోగించి ఎప్పుడూ వెలిగించవద్దని చెబుతున్నారు. ఇది పేదరికాన్ని కలిగిస్తుందని అనారోగ్యానికి కారణం అవుతుందని వాస్తు శాస్త్ర నిపుణులు చెబుతున్నారు. ఇక ఎటువంటి పరిస్థితుల్లోనూ దక్షిణ దిశకు ఎదురుగా దీపాన్ని పెట్టకూడదని సూచిస్తున్నారు. దేవుడి పూజ సమయంలో మనసు దేవుడి పైనే .. లేదంటే సత్ఫలితాలు రావు దేవుళ్ళకు విగ్రహాలకి అభిషేకం చేసే సమయంలో, బొటన వేలితో విగ్రహాన్ని రుద్దకూడదు. వంట గదిలోని వంటకు వాడే పసుపును దేవుడికి వాడకూడదు. ఇలా చేయడం దేవుళ్లకు చికాకు వస్తుందని చెబుతున్నారు. దేవుడి పూజకు వాడే పసుపు, కుంకుమతో పాటు అన్ని వస్తువులను సపరేట్ గా పెట్టుకోవాలి. ఇక పూజలు చేస్తున్న సమయంలో ఎవరైనా అతిథులు వస్తే వారిని నిర్లక్ష్యంగా చూడకూడదు. వారి పట్ల కూడా గౌరవాన్ని ప్రదర్శించాలి. పూజ సమయంలో ఇంటికి వచ్చిన అతిథులు దైవ సమానులని చెప్తారు. అన్నిటి కంటే ముఖ్యంగా పూజ చేసే సమయంలో మనసు దేవుడి మీదే లగ్నం చెయ్యాలి. ఇంట్లో పనుల మీదనో, టీవీ తదితరాల మీదనో లగ్నం చెయ్యటం వల్ల మంచి ఫలితాలు రావు.



# ప్రశాంతతనిచ్చే పూజ గది..

ప్రతి కుటుంబానికీ మూల దైవం అంటూ ఒక దేవత ఉంటారు. వారికి సంబంధించిన విగ్రహాలను, ఫోటోలను పెట్టి పూజ చేసుకునేందుకు ప్రత్యేకంగా ఒక గదిని ఏర్పాటు చేసుకునే వారు గతంలో. ప్రస్తుతం నగరాలలో ఉండటానికే చోటు కరువైన స్థితిలో దేవుడికి ప్రత్యేకంగా ఒక గదినే కేటాయించడం అన్నది సమస్యగా మారుతున్నది. అయినా దైవభక్తి అధికంగా ఉన్నవారు దేవుడికి ఒక గదిని ప్రత్యేకంగా కేటాయించాలనే అనుకుంటారు. అటువంటి వారు వాస్తు ప్రకారం పూజ గదిని ఎక్కడ ఏర్పాటు చేయాలి? ఎలా చేయాలి?

పూజ గదిని సాధ్యమైనంత వరకూ ఈశాన్యం లేదా తూర్పు లేదా పశ్చిమ దిక్కున ఏర్పా టు చేయాలి. దీనికి కారణం తెల్లవారు జామునే సూర్యుడు ఇంటికి ఈశాన్య దిక్కున ఉంటాడు. ఈ సమయంలో యోగ, ధాన్యం, పూజ ఎంతో ప్రశాంతంగా సాగిపోతాయి. సూర్యుడి లేత కిరణాలు ఆరోగ్యానికి ఎంతో మంచి చేస్తాయి. కనుక పూజ గదిని ఏర్పాటు చేసుకోవాలంటే ఈశాన్య దిక్కును ఎంచుకోవడం మంచిది.పెద్ద స్థలం ఉన్నవారైతే ఇంటి మధ్యలో పూజ గదిని ఏర్పాటు చేసుకోవచ్చు. ఎందుకంటే పెద్ద ఇల్లు ఉన్నప్పుడు ఆ ఇంటి మధ్య భాగాన్ని గాలి, వెలుతురు సవ్యంగా పారేందుకు ఖాళీగా ఉంచాలి. ఆ మధ్య ప్రదేశంలో పూజ గది ఏర్పాటు చేసుకోవచ్చు.పూజ గదిని ఎప్పుడూ గ్రౌండ్ ఫ్లోర్‌లోనే ఏర్పాటు చేయాలి తప్ప బేస్‌మెంట్‌లో చేయకూడదు. దీనికి కారణం బేస్‌మెంట్‌లోకి వెలుతురు ప్రసరించదు. సూర్యుడి తొలి కిరణాల వల్ల లబ్ది పొందలేరు. అలాగే పూజ గదిని పై అంతస్థులలో కూడా ఏర్పాటు చేసుకోకూడదు. ఎందుకంటే ఇది అందరికీ అందుబాటులో ఉండాలి. ఇంట్లో పెద్దవారు, కదలలేని వారు ఉంటే ఇది సమస్య అవుతుంది. ఒకవేళ పూజగది ఏర్పాటు చేసుకోవడానికి స్థలం లేకపోతే వంటింట్లోనే ఈశాన్య దిక్కున పూజా మందిరాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. అపార్ట్‌మెంట్లలో ప్రత్యేకంగా పూజ గదిని ఏర్పాటు చేసుకోవడం కుదరదు కనుక ఇది ఉత్తమ పద్ధతి. అయితే పూజా మందిరాన్ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లో పడకగదులలో ఏర్పాటు చేసుకోకూడదు. దీనికి కారణం దేవుడి వైపు కాళ్ళు పెట్టి పడుకోవడానికో లేక దేవుడు ఉన్నాడనే భావనతోనో నిద్రించలేరు. అలాగే పూజగది బాత్‌రూంకు సమీపంలో లేకుండా చూసుకోవాలి. అక్కడి నుంచి వచ్చే శబ్దాలు, వాసనలు వ్యక్తులను డిస్టర్బ్ చేస్తాయి.

ఒకవేళ ప్రత్యేకంగా పూజగదినే ఏర్పాటు చేసుకుంటే విగ్రహాలను ఎటుపెట్టుకోవాలన్నది చాలా మంది సందేహం. ఈ విగ్రహాలను ఈశాన్యం, తూర్పు లేదా పడమర దిక్కున పెట్టుకోవచ్చు. దీనికి కారణం ఉదయం సూర్య కిరణాలు ఈశాన్య, తూర్పు దిక్కు నుంచి ప్రసరిస్తాయి, సాయం వేళల్లో పడమర నుంచి ప్రసరిస్తాయి. కనుక ఇవి విగ్రహాల మీద పడి మరింత భక్తి భావనను కలిగిస్తాయి. విగ్రహాలను ఉత్తర దిక్కు పెట్టకూడదు. ఆ దిక్కున పెడితే ప్రార్థించే వారు దక్షిణ ముఖంగా కూర్చోవలసి వస్తుంది. అలా కూర్చున్నప్పుడు వారి పాదాలు దక్షిణ దిక్కున, తల ఉత్తరం దిక్కున ఉంటాయి. దీని వల్ల శరీరంలోని ఉత్తర మూలమైన తల భూమి నుంచి వచ్చే ఐస్కాంత ఉత్తర ధృవాన్ని వికర్షిస్తాయి. అలాగే దేవుడి గదిలో విరిగిన విగ్రహాలు లేదా చిరిగిపోయిన బొమ్మలను పెట్టుకోకూడదు. ఇందుకు కారణం దానిని చూస్తూ దేవుడి మీద మనసును లగ్నం చేయలేం. అలాగే విగ్రహాలు ఒకదానికి ఎదురుగా ఒకటి పెట్టకూడదు. ఎందుకంటే మనం విగ్రహాలను చూసి పూజించాలి తప్ప అవి ఒక దానిని ఒకటి చూసుకోరాదు. గోడకు ఒక అంగుళం దూరంలో విగ్రహాలు పెట్టాలి. దీని వెనుక ఉన్న కారణం గాలి, అగరొత్తుల పొగ వంటివన్నీ చుట్టుకోకుండా సులభంగా పారడానికే. దేవుడి ముందు దీపాలు వెలిగించేటప్పుడు దానిని విగ్రహం ముం దే పెట్టాలి. అసలు దీపం పెట్టడమే వెలుగు కోసం కనుక విగ్రహం ముందు పెడితే అవి మరింత మెరుగ్గా కనుపిస్తాయి. పూజ సామాన్లను గదిలో ఆగ్నేయ దిక్కున భద్రపరచాలి. దీని వెనుక ఉన్న శాస్త్రీయ కారణం అవి విగ్రహాలకు, మనం కూచోవడానికి అడ్డం లేకుండా ఉంటాయి. అంతేకాదు సూర్య కిరణాలు సవ్యంగా ప్రసరించకుండా అడ్డం ఉండవు.నైవేద్యం పెట్టేటప్పుడు దానిని విగ్రహం ఎదురుగా పెట్టాలి తప్ప మన ఎదురుగా ఉంచుకోకూడదు. పూజ గదిలో డబ్బు ఇతర విలువైన వస్తువులను అక్కడ దాచడం సరికాదు. పూజ గది కప్పు కొద్దిగా కిందకి ఉండేలా చూసుకోవాలి. కారణం దాని వల్ల గది మరింత కుదురుగా కనుపిస్తుంది. పూజ గదిని ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలి. అలాగే ఆ గదికి ఎప్పుడూ రెండు తలుపులు ఉన్న ద్వారాన్నే ఎంచుకోవాలి. అలాగే పూజ గదికి తప్పనిసరిగా గడప ఉండాలి. అలాగే పూజ గదికి లేత రంగులే వేయాలి. తెలుపు, లేత పసుపు లేదా లేత నీలాన్ని ఎంచుకోవచ్చు. దీనివల్ల మనస్సు ప్రశాంతంగా ఉండి దేవుడిపై దృష్టి పెట్టడం సులవవుతుంది.

## ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు పీఆర్ఓగా వంతాల గురునాయుడు



అరకులోయ/పాడేరు, (విశాఖ సమాచారమ్): గౌరవనీయమైన చైర్మన్, షెడ్యూల్డ్ తెగల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిషన్‌కు ప్రజా సంబంధాల అధికారి పి ఆర్ ఓ / డి ఈ ఓ గా అల్లూరి సీతారామరాజు జిల్లా, డుంబ్రిగుడ మండలం, సొవ్వ పంచాయతీ, కమలబంధ గ్రామానికి చెందిన వంతాల గురునాయుడు నియమితులయ్యారు. చైర్మన్ ప్రోగ్రామ్ సమయంలో, గౌరవనీయులైన చైర్మన్ గారు వివిధ జిల్లాల సందర్శనల షెడ్యూల్‌లకు సంబంధించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిషన్ షెడ్యూల్డ్ ట్రైబ్‌ల కోసం అవసరమైన పబ్లిసిటీ కొరకు అందుకు వంతాల గురునాయుడును ప్రజా సంబంధాల అధికారి గా నియమించారు. ఈ సందర్భంగా విజయవాడలో ఎస్టీ కమిషన్ కార్యాలయంలో నియామక పత్రాన్ని గౌ॥ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్, డా. కుంభా రవిబాబు చేతుల మీదుగా అందుకున్నారు.

## విద్యార్థినుల హాస్టల్‌లో జిమ్ ప్రారంభం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థినుల వసతిగృహం(మహారాణిపేట)లో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాయామశాల(జిమ్)ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రారంభించారు. అనంతరం హాస్టల్‌డే వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. విద్యార్థినులు తమ వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరోగ్యంగా ఉంటూ విద్యలో ప్రగతి సాధించాలన్నారు. విద్యార్థులు వసతులను సద్వినియోగం చేసుకుంటూ తమ ఆకాంక్షలను, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు.

కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సినీ గాయకుడు ధనుంజయ్ పలు సినీగీతాలను ఆలపించి, యువతను ఉర్రూతలూగించారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత,రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, వి.విజయలక్ష్మి, చీఫ్ వార్డెన్ ఏ.పల్లవి, బి.మునిస్వామి, కె.రమేష్ బాబు, సిఎస్ఓ మహ్మద్ ఖాన్, డీన్ ఎన్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మండపానికి శంకుస్థాపన చేసిన మంత్రి అమర్నాథ్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోనిశ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ నుదురుపాటి వరహాలు కళ్యాణమండపాన్ని పునః నిర్మాణం చేసేందుకు గురువారం శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పార్లమెంట్ పార్టీ పరిశీలకులు దాడి రత్నాకర్ పాల్గొని పూజ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో నుదురుపాటి తాతాజీ, ఆరేపు కామేష్, కడిమి శెట్టిసతీష్, గుండా రమేష్ గుప్తా, శ్రీధరాల సోమరాజు, కటకం లక్ష్మణరావు, కొత్తూరు లక్ష్మాజీ, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ హైకోర్టులో ఆరు జడ్జిల పోస్టులు ఖాళీ

న్యూఢిల్లీ, ఆగస్టు 4: ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కేవలం ఆరు న్యాయమూర్తుల ఖాళీలు భర్తీ చేయాల్సి ఉందని న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజుజు తెలిపారు. రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఆమోదించిన శాశ్వత, అదనపు న్యాయమూర్తుల సంఖ్య 37 మాత్రమే అని చెప్పారు. అందులో ఆగస్టు 1 నాటికి 24 మంది న్యాయమూర్తులు ఉన్నారు. సుప్రీంకోర్టు కొలిజీయం జూలై 20న ఏడు మంది న్యాయాధికారులకు హైకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి కల్పిస్తూ సిఫార్సు చేసింది. దీంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 31కి చేరిందని మంత్రి చెప్పారు. మిగిలిన ఆరు జడ్జిల ఖాళీలకు సంబంధించి హైకోర్టు కొలీజియం నుంచి ఎలాంటి సిఫార్సులు ప్రభుత్వానికి అందలేదని అన్నారు. హైకోర్టు న్యాయమూర్తుల ఖాళీల భర్తీ న్యాయవ్యవస్థ, పాలనావ్యవస్థ మధ్య సమన్వయంతో నిరంతరం కొనసాగే ప్రక్రియ. దీనికి రాష్ట్ర, కేంద్ర స్థాయిలో వివిధ రాజ్యాంగ సంస్థల మధ్య సంప్రదింపులు, ఆమోదం అవసరం ఉంటుందని మంత్రి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తుల భర్తీని త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

# జాతీయ జెండాతో కలెక్టర్ సెల్ఫీ

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ జాతీయ జెండాతో సెల్ఫీ దిగారు. ఆజాదీ కా అమృత మహోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగాలో భాగంగా గురువారం పార్వతీపురం మన్యం కలెక్టరేట్‌లో సెల్ఫీ పాయింట్‌ను ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రారంభించి స్వయంగా సెల్ఫీ దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ జెండాతో కూడిన సెల్ఫీ భావోద్వేగానికి గురి చేస్తుందన్నారు. ఆ అనుభూతిని వర్ణించలేమని చెప్పారు. జాతీయ జెండా కింద నిలబడటం ఒకరకమైన ఆనందాన్ని మరియు సురక్షితమైన అనుభూతిని అందిస్తుందని నిశాంత్ కుమార్ ఉద్బోధించారు. రాష్ట్రానికి చెందిన పింగళి వెంకయ్య త్రివర్ణ పతాకాన్ని రూపొందించడం సంతోషకరమన్నారు. కలెక్టర్ తన సెల్ఫీని http://www.harghartiranga.com పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి సర్టిఫికేట్ ను పొందారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జిల్లా ఐ అండ్ పిఆర్ అధికారి ఎల్.రమేష్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.ఎస్.ఎన్.రెడ్డి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఆర్. ఉమా మహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.




# గ్రామీణ పేదల హక్కులకై కలక్టర్ కార్యాలయం వద్ద ధర్నా




పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): :గ్రామీణ పేదల హక్కుల కోసం ఆగస్టు 4 వ తేదీన జిల్లా కలెక్టర్ ఆఫీసు వద్ద ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్నా ఇప్పటికీ కూడా గ్రామాల్లో సరైన పౌస్టికరమైన ఆహారం నాణ్యమైన విద్య, వైద్యం అందడం లేదని అన్నారు గ్రామాల్లో ఎంతో కొంత ఆర్థిక వెసులు బాటు కల్పిస్తున్న ఉపాధి హామీ పథకం ను కేంద్ర ప్రభుత్వం అనేక మార్పులు చేసి నిర్వీర్యం చేస్తుందని అన్నారు, పేదలకు భూ పంపిణీ చేయాలని అనేక పోరాటాల ఫలితంగా ఏర్పడిన భూ సంస్కర న చట్టాన్ని తుంగలో తొక్కి పేదల వద్ద ఉన్న భూములను అభివృద్ధి పేరుతో బలవంతంగా లాక్కున్నారు అని అన్నారు, గిరిజన లు కోసం చేసే అటవీ హక్కుల చట్టాన్ని నీరుగారుస్తున్నారని అన్నారు, విద్య, వైద్యం ప్రవేటు పరం చేసి పేదలకు అందకుండా చేస్తున్నారని అన్నారు వెంటనే ఉపాధి హామీ పథకం లో సంవత్సరానికి 200 రోజులు పనిదినాలు కల్పించాలని, భూ రక్షణ చట్టాలైన 9/97,1/70 చట్టాలును పకడ్బందీ గా అమలు చేయాలని, రైతు లు పండించిన పంటలు కు గిట్టు బాటు ధరల కల్పించాలని, కౌలు రైతులు కు అన్ని విధాలుగా ఆదుకోవాలని, కార్మికులు కు నష్టం చేసే 4 లేబర్ కోడ్ లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గేదెల సత్యనారాయణ, సి ఐ టి యు జిల్లా కార్యదర్శి ఎం మన్మధ రావు,అద్యుక్షుడు గొర్లు సన్యాసిరావు, సి ఐ టి యు నాయకులు వి ఇందిరా, బి. వెంకట రమణ, అవినాష్ కుమార్, జ్యోతి, దాలమ్మ, ప్రభావతి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మర్రి శ్రీను వాస రావు పాల్గొన్నారు అనంతరం కలక్టర్ కార్యాలయం ఏ. ఓ. గారికి మోమూరాండాం ఇచ్చారు

# గిరిజన, ఆదివాసీలను 5వ షెడ్యూల్ లో చేర్చాలి



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా నాన్ షెడ్యూల్ లో వున్న గిరిజన, ఆదివాసీలను 5వ షెడ్యూల్ లో చేర్చాలని బెలగాం రైల్వే స్టేషన్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు మీదుగా సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుగత బంగార్రాజు, పి ఎస్ అజయ్ కుమార్ 5వ షెడ్యూల్ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్, అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి, మరియు జిల్లా అధ్యక్షులు భాస్కర రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి సంగం ఆధ్వర్యంలో గురువారం నిరసన నినాదాలు చేస్తూ కలెక్టరేట్ వరకు ధర్నా నిర్వహించారు. అనంతరం ఏ ఓ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కేంద్ర బడ్జెట్ లో 2 లక్షల 4 వేల కోట్లు కేటాయించాలని మరియు 200 రోజులు పని 600 రూపాయలు వేతనం ఇవ్వాలి, పట్టణాలకు వర్తించాలి,అలాగే అటవీ హక్కులు. 71/70- 1/71 చట్టాలు అమలు చేయాలి, భూ పంపిణీ చేపట్టాలి, ఇంటి స్థలాలు ఇవ్వాలి 6 లక్షలు ఇంటి వేయం పెంచాలి, ఎస్సీ ఎస్టీ సబ్ప్లాన్ చట్టాలు పునరుద్ధరించాలి, ఆహార భద్రతా చట్టం ద్వారా 14 రకాల సరుకులు ఇవ్వాలి 55 సంవత్సరాలు దాటిన వారికి నెలకు ఐదు వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలి, కార్మికులకు లేబర్ కోడ్ లు 4 రద్దు చేయాలి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి సోమనాథ్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలి, విద్యా వైద్య రంగం ప్రైవేటీకరణ ఆపాలి డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలోసిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుగత బంగార్రాజు, పి ఎస్ అజయ్ కుమార్ 5వ షెడ్యూల్ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్, అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి, మరియు జిల్లా అధ్యక్షులు భాస్కర రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి సంగం, ఆర్ శ్రీదేవి హైందవ జిల్లా కార్యదర్శి వై. మన్మధరావు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, జెన్నీ ఈశ్వరరావు, టీ. ప్రభావతి, ఎల్ దాలమ్మ, కే శాంతమ్మ ,కే సీమయ్య , జి. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# జంఝావతి జంజాటకం నకు ముగింపు ఉండదా.....?

- ఒడిశాతో దశాబ్దాల కాలంగా వేడిని చిక్కుముడి.
- 2006లో 5 కోట్లతో రబ్బర్ డ్యాం ఏర్పాటు.
- 1976లో ప్రారంభమైన నేటికీ పూర్తి కాని ప్రాజెక్టు.
- ఎత్తిపోతల పథకం ద్వారా కేవలం వెయ్యి ఎకరాలకు సాగునీరు.
- అర్థాంతరంగా నిలిచిపోయిన ఎగువ దిగువ కాలువలు.



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): సాగునీటి ప్రాజెక్టులను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్మాణం చేపడుతున్న అప్పటికీ జంఝావతి డ్యాం పై నిర్లక్ష్య ధోరణి చూపిస్తున్నారని ఈ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్వతిపురం జిల్లా కొమరాడ మండలం లో రాజు లక్ష్మీపురం గ్రామం వద్ద 1976లో అప్పటి అప్పటి మంత్రిగా పనిచేసిన కృష్ణమూర్తి నాయుడు కాలం లో ప్రారంభించి న జంఝావతి జంఝావతి ప్రాజెక్టు నేటికీ శబ్దాలు గడుస్తున్నా ప్రాజెక్టు లక్ష్యం పూర్తి కాలేదని రైతులు చెబుతున్నారు. ప్రాజెక్టుల నిర్మాణానికి ఒరిస్సా తో వివాదాన్ని పాలకులు పరిష్కరించకపోవడం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. గతంలో ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్రెడ్డి ఉన్నప్పుడు వృధాగా ఉన్న ప్రాజెక్టును రైతులకు సాగునీరు అందించే విధంగా అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో 5 కోట్ల రూపాయలతో రబ్బర్ డ్యామ్ ఏర్పాటు చేసి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టారు. ప్రాజెక్టుకు పునాది రాళ్ల పడి నేటికీ నాలుగు దశాబ్దాలు కా వస్తున్న రైతు కల నెరవేరడం లేదు. ప్రాజెక్టు వస్తుందని తద్వారా సాగునీరు వస్తుందని భూములు ఇచ్చిన రైతులు ఆశలు అడియాశలు అయ్యాయి. ముందుకు సాగక వెనక్కి వెళ్ళ లేక పరిస్థితి దయనీయంగా మారింది. దీంతో ప్రాజెక్ట్ ఏ ప్పుడు పూర్తవుతుందో అనే పార్వతీపురం, కురుపాం నియోజకవర్గం లో 75 గ్రామాల ప్రజలు ఎదురు చూస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వం లో జంఝావతి పూర్తిచేయాలని ప్రతిపక్షంలో ఉన్నా వై ఎస్ ఆర్ సి పి డిమాండ్ చేసింది. టిడిపి ప్రాజెక్టు పూర్తి చేయక చేయలేక చతికల పడింది. కానీ జంఝావతి పూర్తి చేస్తారని పాదయాత్రలో లో ప్రతిపక్ష నాయకుడు హెూదాలో జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. వైఎస్ఆర్సిపి నాయకులు హామీ కూడా ఇచ్చారు. కానీ ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. గత టీడీపీ పై ఒత్తిడి తెచ్చినా మనపై ప్రాజెక్టు పూర్తి చేయవలసిన బాధ్యత ఉందన్న విషయం గ్రహించే తెలుగు సకాలంలో ప్రాజెక్టును పూర్తిచేసి ప్రజల చేత మన్ననలు పొందుతారు లేక టీడీపీ బాటలోనే అడుగులు వేసి డబ్బులు ఇచ్చే వాళ్ళు తింటారు వేచి చూడాల్సిందే.

**వివాదంలో 1100 ఎకరాలు:** జంఝావతి ప్రాజెక్టు నిర్మించడానికి 22 75 ఎకరాల భూమిని సమీకరించి వలసి ఉంది. అందులో ఆంధ్ర ప్రదేశ్ నుంచి పదకొండు వందల ఎకరాలను ఈ ప్రాజెక్టు కోసం రైతుల నుంచి సేకరించారు. ఇంకా ఒరిస్సాకు చెందిన 10 గ్రామాల నుంచి 11 75 ఎకరాలు సేకరించాల్సి ఉంది. కానీ అందుకు ఒరిస్సా రాష్ట్ర ఒప్పుకోలేదు. అలా చేస్తే ఒరిస్సా రాష్ట్రంలోని పలు గ్రామాలు ముంపుకు గురవుతాయి. ఈ గ్రామాల ప్రజలకు నష్టపరిహారం చెల్లించి వేరే ప్రాంతాలకు తరలించడానికి ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఒరిస్సా ప్రభుత్వం మోకాలు అడ్డుతుంది. దీంతో జంఝావతి ప్రాజెక్టు పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా తయారైంది.

**ప్రాజెక్టు సామర్థ్యం:** జంఝావతి ప్రాజెక్టు సామర్థ్యం 3.2 టీఎంసీలు ఒరిస్సా రాష్ట్రంలోని 10 గ్రామాల తరలించి 11 75 ఎకరాలు వారి నుండి సేకరిస్తే స్టొరేజ 3.7 టీఎంసీలు ఉంటుంది. ప్రస్తుతం ఆంధ్రాకు సంబంధించి పదకొండు వందల ఎకరాలు మాత్రమే ప్రాజెక్టు గర్భంలో వృధాగా పడి ఉండడం రైతులు పంటలు వేయడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే డివిజన్ పరిధిలో మండలాలకు 246040 ఎకరాలకు సాగు నీరు అందించవచ్చు. జలవనరుల శాఖ అన్న మాట కాని భూ సేకరణ పూర్తికావడంతో కాకపోవడంతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వెయ్యి ఎకరాలకు మాత్రమే సాగునీరు అందిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే గ్రావిటీ ద్వారా ఆరు వేల ఎకరాలకు లిఫ్ట్ ద్వారా 15 వేల ఎకరాలకు సాగునీటిని అందించవచ్చు.

**రబ్బర్ డ్యాం ఉపయోగం:** జంఝావతి డ్యాం వద్ద 2006లో ఆస్ట్రేలియా టెక్నాలజీతో ఆసియాలోనే మొట్టమొదటి సారిగా ఐదు కోట్ల రూపాయలతో రబ్బర్ డ్యాం ను నిర్మించారు. అయితే ఈ రబ్బర్ డ్యాం ద్వారా కేవలం లిఫ్ట్ ఇరిగేషన్ అవసరమైన నీటిని మాత్రమే మళ్ళించే అవకాశం ఉంది. ప్రాజెక్టు వద్ద రివర్ గ్యాస్ మధ్యలో ఇరు వైపులా రెండు రబ్బరు చూపులను ఏర్పాటు చేశారు. పొలాలకు విడిచిపెట్టాలి. అప్పుడప్పుడు ఈ యూట్యూబ్ లో కి గాలిని విడిచిపెడతారు. గాలి లోపలికి వెళ్లగానే ట్యూబ్లు ఉబ్బి కేవలం0.03 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంటుంది. అంతకన్నా ఎక్కువ నీరు వస్తే ట్యూబ్ పై నుంచి కిందకి వెళ్ళిపోతుంది. కేవలం లిఫ్ట్ ఇరిగేషన్ కు అవసరమైన నీటిని అందించడానికి మాత్రమే ఈ రబ్బర్ డ్యామ్ ఉపయోగపడుతుంది. అయితే ఆస్ట్రేలియా టెక్నాలజీ మాత్రం చాలా గట్టిది. బుల్లెట్ సైతం దిగ లేనంత గట్టితనం వీ టి సొంతం. తుఫాన్లు వచ్చి వరద ఉధృతి చెట్లు కొట్టుకువచ్చిన సందర్భంలోనూ ఈ దెబ్బకు ఏమి కాదు.



## అంగన్వాడీ భవనాలు వేగవంతం కావాలి



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): నాడు - నేడు కార్యక్రమంలో అంగన్వాడీ భవనాలు వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. నాడు - నేడు అంగన్వాడి భవనల పనులపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గురు వారం సమీక్షించారు. జిల్లాలో ఇప్పటికే తుది జాబితాగా మంజూరు చేసిన పనులు అన్నింటినీ తక్షణం మొదలు పెట్టాలని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే పాలనాపరమైన ఆమోదం జారీ చేసిన 49 పనులకు తక్షణం రివాల్వింగ్ ఫండ్ జమ చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. కార్యనిర్వాహక ఏజెన్సీలతో ఒప్పందం పూర్తి చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. సంబంధిత పనులకు తీర్మానాలు చేయడం, బ్యాంక్ ఖాతాలు ప్రారంభించడం, డి.ఇ.ఓ లాగిన్ కు రావడం అచ్చట నుండి రివాల్వింగ్ ఫండ్ విడుదల కావడం వరకు శుక్ర వారం నాటికి పూర్తి కావాలని ఆయన ఆదేశించారు. జాప్యం చేసే వారి పట్ల చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఇన్ ఛార్జ్ జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి విజయ గౌరీ మాట్లాడుతూ మొత్తం 116 పనులు మంజూరు అయ్యాయని, వాటిలో తుదిగా 99 పనులు ఉన్నాయని చెప్పారు. తుదిగా నిర్ణయించిన పనుల్లో 49 పనులకు పాలనాపరమైన ఆమోదం జారీ చేయడం జరిగిందని అన్నారు. 17 పనులు వివిధ కారణాల రీత్యా మంజూరు జరగలేదని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి పి. బ్రహ్మాజీ రావు, కార్యనిర్వాహణ శాఖ ఇంజినీరింగ్ అధికారులు ఓ. ప్రభాకర రావు, జె. శాంతీశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## పెలోసీ పర్యటనపై ఆగ్రహం... తైవాన్ జలసంధిపై క్షిపణుల వర్షం కురిపించిన చైనా



అమెరికా చట్టసభ స్పీకర్ నాన్సీ పెలోసీ తమ హెచ్చరికలను లక్ష్యపెట్టకుండా తైవాన్ లో పర్యటించడం పట్ల చైనా రగిలిపోతోంది. తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని అమెరికాకు ఇప్పటికే హెచ్చరికలు చేసిన ఈ డ్రాగన్ దేశం... తాజాగా తైవాన్ జలసంధిపై క్షిపణుల వర్షం కురిపించింది.

తైవాన్ పర్యటన ముగించుకుని పెలోసీ వెళ్లిపోయిన మరుసటి రోజే చైనా నావికాదళ, వాయుసేన విన్యాసాలు చేపట్టింది. తైవాన్ చుట్టూ ఆరు ప్రాంతాల్లో ఈ విన్యాసాలు నిర్వహించింది. తూర్పు తైవాన్ జలసంధిలోని నిర్దేశిత ప్రాంతాలను లక్ష్యాలుగా ఎంచుకుని చైనా లాంగ్ రేంజి ప్రెసిషన్ మిస్సైళ్లను ప్రయోగించింది. దీనిపై చైనా సైన్యం స్పందిస్తూ, ఈ విన్యాసాలతో తాము ఆశించిన ప్రయోజనం దక్కిందని వ్యాఖ్యానించింది.

కాగా, చైనా సముద్ర, గగనతల విన్యాసాలు చేపట్టిన కాసేపటికే అనేక అమెరికా యుద్ధనౌకలు ఆ ప్రాంతంలో మోహరించాయి. చైనా ప్రతీకార చర్యలను తాము నిశితంగా గమనిస్తున్నామని తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. పరిస్థితి విషమించకుండా తమ సైన్యం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని తెలిపింది.

# శ్వేత విప్లవానికి దిక్సూచి స్వాతంత్ర్య సమరయోధులు 'కాకాని'



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పాడి, కోళ్ల పరిశ్రమల అభివృద్ధికి, శ్వేత విప్లవానికి స్వాతంత్ర్య సమరయోధులు కాకాని వెంకటరత్నం మార్గదర్శకులని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువసంఘటన్ (ఎన్‌వైకె) రాష్ట్ర సలహా కమిటీ సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ పేర్కొన్నారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువసంఘటన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'స్వచ్ఛత పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం జరిగిన స్వాతంత్ర్య సమరయోధులు కాకాని వెంకటరత్నం జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మూలం ... సహకార రంగం విస్తృతంగా అభివృద్ధి చెందేలా రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ఆవిర్భావానికి 'కాకాని' శ్రీకారం చుట్టిన చిరస్మరణీయునిగా రైతుల గుండెల్లో నిలిచారన్నారు. దేశ స్వాతంత్ర్యం సాధన కోసం జరిగిన క్విట్ ఇండియా, జై ఆంధ్రా ఉద్యమాలు, ఉప్పు సత్యాగ్రహంలలో 'కాకాని' క్రియాశీలకంగా పాల్గొని వెల్లూరు, తంజావూరు కారాగారాలలో శిక్షను అనుభవించారన్నారు. 'కాకాని' మంత్రిగా వ్యవహరించిన కాలంలోనే రూపొందించిన సంక్షేమ ప్రణాళికలే నేటికీ ఆదర్శ పథకాలుగా విరాజిల్లుతున్నవన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ముక్త్యాల రాజు, డాక్టర్ కె.ఎల్.రావులతో కలసి 'కాకాని' కృషి చేశారన్నారు. ఈ ఫలాలు నేడు కృష్ణా డెల్టా రైతాంగం అనుభవిస్తోందన్నారు. రాష్ట్ర డెల్టా డ్రైనేజ్ డెవలప్ మెంట్ ఏర్పాటు ద్వారా వ్యవసాయ ముంపు నివారణకు వ్యవసాయ మంత్రిగా ఆయన కృషి మరువలేనిదన్నారు. 1972 భూ సంస్కరణల బిల్లు రూపొందినపుడు రైతాంగ ప్రయోజనాలు దెబ్బతినకుండా ఉండే విధంగా ఆయన చేసిన కృషి మరువలేనిదని కాండ్రేగుల వెంకటరమణ అన్నారు. సమావేశానికి ముందు మండల ప్రజా పరిషత్ అధికారి డి.చంద్రశేఖర్ స్వాతంత్ర్య సమరయోధులు కాకాని వెంకటరత్నం చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువసంఘటన్ జిల్లా యువజన అధికారి జి.మహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా యువజన సర్వీస్ శాఖ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి.నూకరాజు, జిల్లా క్రీడా ప్రాధికారిక సంస్థ అధికారి బి.అచ్యుతకుమార్, ఎస్‌బిసిసి జిల్లా కో-ఆర్డినేటర్ లిఖిత పరిమళ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.నాగమణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'స్వచ్ఛత పక్షోత్సవాలు' అంశంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతిని బి.జ్ఞానేశ్వరి ద్వితీయ, తృతీయ బహుమతులను కె.భార్గవి, టి.భాను దుర్గాప్రసాద్ సాధించారు.

# మున్సిపల్ షాపులను సత్వరమే నిర్మాణం చేయాలి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి జోన్ 3వ వార్డు మెయిన్ రోడ్డులో పడగొడుతున్న పాత మున్సి పల్ షాపుల స్థానంలో సత్వరమే కొత్తవి నిర్మాణం చేయుటకు తగిన ప్రణాళిక రూపొందించే విధంగా చేయాలని జీవిఎంసీ అధికారులను, స్థానిక శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుల ను 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పల కొండ కోరారు. భీమిలి మెయిన్ రోడ్డులో పడగొడు తున్న షాపులను కార్పొరేటర్ గంటా అప్పలకొండ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, టెక్కలి నియోజకవర్గం పరిశీ లకులు గంటా నూకరాజుతో కలసి స్వ యాన వెళ్లి పరిశీలించారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ గంటా అప్పలకొండ తగు సూచనలను ఇవ్వడమైనది. మెయిన్ రోడ్డు నిత్యం రద్దీగా ఉండటం, అందులో శుక్రవారం వరలక్ష్మి వ్రతం కావడంతో ఇంకా ఎక్కువ జనాలు మార్కెట్ కోసం వచ్చే అవకాశం ఉంది. అందువలన మట్టిని తొలగించేటప్పుడు, మెషిన్ తో భవనాలు పడగొట్టేటప్పుడు ప్రజలకు ఎటువంటి అపశృతి జరగ కుండా తగు జాగ్రత్తలు తీసుకొనే విధంగా సూచనలు చేయడం అయిం ది. అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పాత షాపుల స్థానంలో కొత్తవి నిర్మాణం చేసి స్థానిక నిరుద్యోగులకు మరియు ఇంతకుముందు వ్యాపారం చేసుకున్న వారికి జీవిఎంసీ నియమ నంబంధనలు ప్రకారం షాపులను కేటాయించాలని కార్పొరేటర్ గంటా అప్పలకొండ కోరారు.

# వైఎస్సార్ జలకళ అమలు ఎప్పుడు !



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** :వైఎస్సార్ జలకళ పథకాన్ని అమలుచేసి రైతులందరికీ అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరుతూ పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం కేంద్రంలో సీఐటీయూ,.సిపిఎంపార్టీ గిరిజన సంఘం నాయకులు పత్రికా విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసారు.అనంతరం సిపిఎం పార్టీ మండల కన్వీనర్ కొల్లి సాంబమూర్తి సీఐటీయూ నాయకులు యామక గౌరునాయుడు గిరిజన సంఘం నాయకులు మండంగి గణపతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులందరినీ అన్ని విధాలుగా ఆదుకుంటాం.

రైతే రాజు రైతే ఈ దేశానికి వెన్నుముక అంటూ అలాంటి రైతుల్ని అన్నివిధాలుగా ఆదుకోవాలని వారికి భరోసా కల్పించాలని వారు పండించిన పంటలకు నీటి సదుపాయం కల్పించాలని కోరుతూ ఐదు ఎకరాల్లోపు భూమి కలిగిన వారికి రెండున్నర ఎకరాల వరకు భూమి ఉన్న ప్రతి రైతుకు గానూ వ్యవసాయ బోరుతోపాటు వ్యవసాయ పంపు సెట్ మరియు విద్యుత్ కలెక్షన్ కూడా ఉచితంగా ఇచ్చే విధంగా నియోజకవర్గానికొక లారీ మంజూరుచేసి ఆ లారీ ద్వారా రైతులకు బోర్లు పంపి సెట్లు విద్యుత్ మీటర్లు బిగించి నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ చెప్పడం జరిగిందని అయితే నేటికీ మూడు సంవత్సరాలు కావచ్చిన కురుపాం నియోజకవర్గం లొకొమరాడ,గుమ్మలక్ష్మింపురం, కురుపాం,గరుగుబిల్లి, మండలం తోపాటు జియ్యమ్మవలస మండలం లొ పరసపాడు గ్రామంలో మాజీ డిప్యూటీ సీఎం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి ఒకే ఒక బోరు ప్రారంభించి తీయడం జరిగింది తప్ప నియోజకవర్గమైన ఇంకెక్కడా లేదని ఇలాంటి సందర్భంలో కొమరాడ మండలంలో ముప్పై, ఒక పంచాయితీలో సుమారు రెండు వంద యాభై మంది రైతులు అయిదు ఎకరాలు లోపు రెండున్నర ఎకరాల వరకు భూమి కలిగిన రైతు లు దరఖాస్తులు చేసుకోగా అందులో పది మంది రైతులకు మొదటి దశలో బోర్ లు మంజూరు అయ్యాయని అధికారులు చెప్పడమే తప్ప ఒక్క బొరుకూడా మంజూరైన గత విజయనగరం జిల్లాలో ఉన్న పీడీ వైఎస్సార్ జలకళ మంజూరుచేస్తున్నామని పత్రికా ప్రకటనలు మీద ప్రకటనలు తప్ప నేటికీ మా కురుపాం నియోజకవర్గం కొమరాడ మండలంలోని 31 పంచాయతీలోగల గ్రామాలకు సంబంధించి ఒక్క బోరు కూడా తీయటం లేదని ఇలాంటి పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పాటు అయిన తర్వాత కూడా వైఎస్సార్ జలకళ ఉందా లేదా అనేది కూడా కొత్త పీడీ మరిచిపోయె పరిస్థితి ఉందని ఎందుకంటే పార్వతీపురం మన్యం జిల్లా విడిపోయిన తర్వాత దానిపైన పత్రికా ప్రకటన కూడా నేటికీ ఇవ్వని పరిస్థితి ఉందని ఇప్పటికే అనేకమంది పీడీలు మారారు తప్ప పత్రికా ప్రకటనలు తప్ప వైఎస్సార్ జలకళ ఉందా లేదా అనే విషయం పూర్తిగా పీడీ గారు చెప్పకపోవడం చాలా అన్యాయమని ఇలాంటి సందర్భంలో రైతే రాజు రైతే వెన్నెముక అంటున్న పాలకులు ఆ రైతుని అప్పులు పాలు చేసి వెన్ను విరిచి ఆత్మహత్య వైపు చూసే విధంగా ప్రేరేపించే

పరిస్థితి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని

కావున వెంటనే వైఎస్సార్ జలకళ మంజూరు చేసి బోరు పంపు సెట్ వేసి విద్యుత్ మోటారు బిగించి రైతులకు అన్ని విధాలుగా ఆదుకోవాలని లేనియెడల భవిష్యత్తులో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని సంధర్భంగా నాయకులు అన్నారు

# కోదండరామాలయంలో ఘనంగా విగ్రహప్రతిష్టా మరియు అన్నదాన కార్యక్రమం



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో గల జగ్గయ్య చెరువులో నూతనంగా కోదండ రామ ఆలయ నిర్మాణం జరిగింది విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మరియు అన్న సంతర్పణకి ముఖ్యఅతిథిగా మన ప్రియతమ శాసనసభ్యులు పెండెం దొరబాబు హాజరయ్యారు స్వామి వారి దర్శనం చేసుకున్న అనంతరం జగ్గయ్య చెరువు వాసులు త్వరలో రుణం తీర్చుకుంటారని జగ్గయ్య చెరువు అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని స్థానిక నాయకులు మాట్లాడి రోడ్లు డ్రైలు పెట్టిస్తానని మాట ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ గండేపల్లి రామారావు బాబి మున్సిపల్ కమిషనర్ మాగాపు రామ్మోహన్రావు మున్సిపల్ డి ఈ ఏయి మరియు ఆలయ కమిటీ సభ్యులు పోతురాజు రాంబాబు కోటి మధు సూరిబాబు నాగేశ్వరరావు ఈశ్వరరావు బండి రవి కావాలి పోశయ్య చింతాడి నీలవేణి మరియు భక్తులు పాల్గొన్నారు.


# శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.




## కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

# స్థాయి సంఘంలోని అంశాలన్నీ ఆమోదం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘ సమావేశంను శుక్రవారం స్టాండింగ్ కమిటీ చైర్పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జివిఎంసి పాత సమావేశ మందిరంలో జరిగింది. స్టాండింగ్ కమిటీ అంశాలలో మొత్తం 7 అంశాలు పొందుపరచగా అందులో అన్ని అంశాలు ఆమోదం పొందాయని చైర్పర్సన్ తెలిపారన్నారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికలు కాబడిన సభ్యులందరూ పాల్గొనగా జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ పాల్గొన్నారు.

ఈ సమావేశంలో స్థాయి సంఘ సభ్యులతో పాటు కార్యదర్శి పి నల్లనయ్య, డిసి(రెవెన్యూ) ఫణిరాం, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి వాసుదేవ రెడ్డి, 3, 5 జోన్ల కమిషనర్లు శివ ప్రసాద్, కృష్ణ, డిఇఓ శ్రీనివాస రావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిశ్రమల్లో భారీ ప్రమాదాలు అగ్ని ప్రమాదాలు విషవాయు లీకేజ్ వంటి ఎల్ జి పాలిమర్స్ లో మొదటి ప్రమాదం మొదలైందని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఎల్ జి పాలిమర్స్ లో విషవాయులు వెలువడి అనేకమంది సుమారు 400 మంది అస్వస్థతకు గురయ్యారని సుమారు 14 మంది చనిపోయారని చనిపోయిన కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు చొప్పున ఇవ్వడం జరిగిందని తరువాత జవహర్ లాల్ నెహ్రూ ఫార్మసిటికల్ పారిశ్రామిక వాడలో జరిగిన ప్రమాదాల్లో చనిపోయిన వారికి 10 లక్షలు 15 లక్షలు 20 లక్షలు మాత్రమే ఇవ్వడం జరిగిందని ఎల్ జి పాలిమర్స్ లో వైసిపి నాయకులకు వాటాలు ఉండటం వల్ల ఆందోళన జరగకుండా వెనువెంటనే చర్యలు తీసుకొని కోటి రూపాయలు చొప్పున చనిపోయిన వ్యక్తులకి ప్రమాదానికి గురి ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి రెండు లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించారని తక్కిన సెజ్ లలో జరిగిన ప్రమాదాల్లో చనిపోయిన వారికి ఎల్జి పాలిమర్స్ లో ఇచ్చిన పరిహారం తక్కిన వాటికి చెల్లించలేదని వైసిపి వారికి వాటాలు ఉన్నచోట ఒక విధం గా తక్కిన చోట మరో విధంగా ద్వంద విధానం పాటిస్తున్నారని వెంకటరావు మండిపడ్డారు. బ్రాండెక్స్ సెజ్ లో విషవాయువు లీకై 150 మందికి పైగా కార్మికులు అస్వస్థతకు గురి కావడం దిగ్భ్రాంతిని కలిగిస్తుందని నిబంధనలను భద్రత ప్రమాణాలను ఏమాత్రం పట్టించుకోని యాజమాన్యం కంపెనీలో కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న తీరుకు, మొద్దు నిద్ర వీడని పాలకుల నిర్లక్ష్యానికి ఈ సంఘటన నిలువెత్తు నిదర్శనం అని వెంకటరావు తెలిపారు. సరిగ్గా రెండు నెలల క్రితం జూన్ 3 తేదీన ఇదే సెజ్ సీడ్స్ దుస్తుల కంపెనీలో విషవాయువు లీక్ అయిన తీరు రాష్ట్రంలో కలకలం రేపిందని అప్పట్లో 350 మందికి పైగా కార్మికులు ఆసుపత్రి పాలయ్యారని వీరిలో కొందరు పూర్తిస్థాయిలో కోలుకోలేదని ఇంత దారుణం జరిగిన తర్వాత ప్రభుత్వం చర్యలు తీసుకొని ఉంటే నిన్న ఈ ప్రమాదం జరిగేది కాదని పరిశ్రమల యాజమాన్యం దగ్గర అవినీతికి అలవాటు పడి అధికారి యంత్రాంగం పాలకులు కుమ్మక్కై, భద్రతా ప్రమాణాలు పాటించకుండా పొల్యూషన్ బోర్డ్ నెలవారి తనిఖీలు చేయకపోవడం వల్ల జరిగిన ప్రమాదం పై ప్రభుత్వం చర్యలు తీసుకొని ఉంటే ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండేవి ప్రభుత్వం మంత్రులు అట్ట హాసపు పర్యటనలు హార్బాట ప్రకటనలు తప్ప జరిగింది శూన్యం కార్మికులు కష్టజీవులు ప్రాణాలను పూచిక పుల్లల కన్నా హీనంగా తీసి పారేస్తున్న యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి పాలకులకు ఎందుకు కనిపించడం లేదని వెంకటరావు ప్రశ్నించారు. తాజా సంఘటన జరిగిన తర్వాత ఆసుపత్రిలో బాధితులను పరామర్శించిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఈ ప్రమాదం యాదృచ్ఛికమా ఉద్దేశపూర్వకంగా జరిగిందా అన్న విషయం తేలవలసి ఉందని అమర్నాథ్ అన్నారని మొన్న జరిగిన సంఘటనపై చర్యలు తీసుకొని ఉంటే ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండేవని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ఇ-టెండరు ప్రకటన నెం. ETCECONIIVSKP 2022073, తేది. 27.07.2022

పని పేరు: కొరాపుట్-సింగపూర్ రోడ్ డబ్లింగ్ ప్రాజెక్టు- ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు డివిజన్ నందు కోరాపుట్- సింగపూర్ రోడ్ డబ్లింగ్ ప్రాజెక్టునకు సంబంధించి విశాఖపట్నం వద్ద టైపు-VI & టైపు-V క్వార్టర్లు నిర్మించుట.

సుమారు పని విలువ: ₹ 562.51 లక్షలు, బయానా: ₹ 4,31,300/-, పని పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 18.08.2022న 1200 గంటలకు

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్సైట్ నందు లభిస్తాయి. ఈ టెండరునకు ఏదైనా మార్పులు/ సవరణ జారీ చేయబడినదేమో తెలుసు కొనుటకు టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందు వెబ్సైట్ మరొకసారి చూడవలసినదిగా టెండరుదారులను కోరుచున్నాము.

టెండరుదారులు సూచనలు అన్నింటిని టెండరుదారులు జాగ్రత్తగా చదవాలి మరియు అన్ని సూచనలు, చెక్ లిస్టులు, టెండరు డాక్యుమెంట్ యొక్క టెండరు ఫారం (రెండవ షీటు) చాప్టర్-2 పట్టిక-I నందలి పేరా-3.1 (అదనపు) చెక్ లిస్టులు)తోసహా అన్నింటిని సమ్మతించినట్లు నిర్ధారించాలి, పట్టిక-B పరిశీలించాలి మరియు చార్టర్డ్ అకౌంటెంట్ చేత సంతకం చేయించి దాఖలు చేయాలి.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (Con), భువనేశ్వర్

PR-67/CF/22-23


# రైల్వే లోకో రన్నింగ్ స్టాఫ్ ఆందోళన

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగ ప్రైవేటీకరణ ఆపాలని, లేబర్‌కోడ్స్ రద్దుచేయాలని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి కుమార్ డిమాండ్ చేసారు.

అల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు, దేశ వ్యాపింతంగా అన్ని డిఆర్ఎం ఆఫీస్ ముందు జరుగుతున్న కార్యక్రమం లో భాగంగా, లోకో రన్నింగ్ స్టాఫ్ మరియు రైల్వే ఉద్యోగుల డిమాండ్లు పరిస్కారం కొరకు AILRSA Waltair డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో 12గంటలపాటు ఉ.6గం నుండి సా 6గం వరకు ఈ రోజు తే.04.8.22 దిన " హంగర్ ఫాస్ట్ " కార్యక్రమం జరుగుతున్నది.

**డిమాండ్లు :** లోకో రన్నింగ్ స్టాఫ్ సైన్ ఆన్ నుండి సైన్ ఆఫ్ వరుకు 9గం పనికే పరిమితం చేయాలి. లోకో టూల్స్, సేఫ్టీ పరికరాలను లోకో క్యాబ్ లో ఏర్పాటు చేయాలి. లీవ్ రిజర్వు, ట్రైనీ రిజర్వు, అత్యవసర సిబ్బందితో సహా అన్ని లోకో రన్నింగ్ స్టాఫ్ ఖాళీ పోస్టులను తప్పనిసరిగా వెంటనే పూరించాలి. మహిళా లోకో పైలట్లు, అసిస్టెంట్ పైలట్లలకు వారు పనిచేసే చోట అవసరమైన సౌకర్యాలను వెంటనే ఏర్పాటు చేయాలి. స్కెట్యూటీ అలవెన్సు పై విధించిన పరిమితులను ఉపసంహరించాలి.

ఎఎల్‌పి/ఎల్‌పిలకు డెటోనేటర్లు ను అప్పగించే పద్ధతిని ఆపు చేసి వాటిని లోకో క్యాబ్ లో ఉంచే ఏర్పాటు చేయాలి. రైల్వే ప్రయోజనాలు దృష్ట్యా అభద్రతా పని పద్ధతులను వెంటనే ఆపివేయాలి. త్రి స్టార్ హొటల్ క్వాలిటీ తో సమానంగా రన్నింగ్ రూముల్లో ఫుడ్ క్వాలిటీ ని మెయింటైన్ చేయాలి. 'వెరీ గుడ్ ' నిబంధన తో నిమిత్తం లేకుండా అర్హులైన వారందరికీ ఎంఎసిపి ప్రమోషన్లు ఇవ్వాలి. 3 సం. రాలు పూర్తి అయిన తరువాత కూడా సిసి/టిఎల్‌సి/ డీపీసీ లను, ఎల్‌పిగా ఉపయోగించు కోవడాన్ని ఆపు చేయాలి. ఎస్‌సిఎంఎన్‌లో పిడిటి ఎండ్ వద్ద ఛార్జ్ ఇచ్చే వారికీ, ఛార్జ్ తీసుకొనే లోకో రన్నింగ్ సిబ్బందికి ట్రాన్స్పోర్ట్ సౌకర్యం ఏర్పాటు చేయాలి. జిపిఎల్ న్యూ సైడింగ్ వద్ద ఛార్జ్ తీసుకునేందుకు జి వద్ద ఫుట్పాత్ ను ఏర్పాటు చేయాలి. జిపిఎల్ యార్డ్‌లో 10 ట్రైన్లు కు పైబడి లోడిరగ్ అన్లోడిరగ్ జరుగుతున్నందున లోకో క్రూ, గార్డ్‌లు జిడిఆర్ కండక్ట్ చేయడం అపుచేయాలి.

సైడిరగ్స్ వద్ద ట్రైనీ ఎస్ఎం, టిపిలను ఎర్పాటు చేయాలి. డబ్ల్యూఎజి-12 లోకో లో మరియు డిపిడబ్ల్యుసిఎస్(లోటస్) లోకో లోను పని చేసేందుకు ఎల్‌పి, ఎఎల్‌పిలకు తగు ట్రైనింగ్ ను ఏర్పాటు చేయాలి. lotusకు ఒక్క ఎల్‌పినే వినియోగించడం ఆపుచేయాలి. క్రూ లాబీ వద్ద క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం మరింత ఎక్కువ సిఎంఎస్ సిస్టాన్ని ఎర్పాటుచేయాలి. ఎడిఇఇ/ఓపి పెటర్నిటీ లీవ్ ను రెగ్రెట్ చేయడం ఆపాలి.

క్రూ బుకింగ్ బోర్డు, అనుమతికి సంకేతం ఇస్తున్నప్పుడు, డ్యూటీ అవర్స్ తో నిమిత్తం లేకుండా లీవ్ శాంక్షన్ చేయాలి.

డివైడి వద్ద లోకో క్రూ, గార్డ్ ఇన్వాలిడ్ బిపిసి రేకుకు జిడిఆర్ కండక్ట్ చేయడాన్ని ఆపుచేసి, బిపిసి ఇన్వాలిడ్ రేకుల పరీక్షకు సి&డబ్ల్యూ స్టాఫ్ ను ఎర్పాటు చేయాలి.

రెండు సం..రెసిడెన్సీ పెరిడ్ ను పూర్తి చేసి, 80% రేషియో లో ఫెయిల్ అయిన ఎఎల్‌పి లను ఎస్ఆర్.ఎఎల్‌పి మొదల్కైన ప్రొమోషన్స ఇవ్వాలి. డివిజన్ ప్రెడిడెంట్ ఎస్‌సి పానిగ్రహి, బ్రాంచ్ ప్రెసిడెంట్ ఎస్‌కె చక్రవర్తి అధ్యక్షత వహించగా ఈ హంగర్ ఫాస్ట్ కార్యక్రమాన్ని జోనల్ అధ్యక్షులు ఎస్‌కె చౌబెయ్ ప్రారంభిచారు. డివిజన్ కార్యదర్శి A భోళానాధ్ డిమాండ్స్ ప్రాధాన్యత ను వివరించి, ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. రైల్వే బోర్డు పరిది లో సమస్య పై రైల్వే బోర్డు చైర్మన్ డ సీఈఓ, న్యూఢిల్లీకి డివిజన్ పరిధిలో సమస్యల పై డిఆర్ఎంకి ది విజనల్ సెక్రటరీ ఎ భోళానాధ్ నాయకత్వంలో ప్రతినిధి బృందం మెమోరాండంలు సమర్పించెనున్నారు.

# జైతవరంలో "తల్లిపాల వారోత్సవాలు"



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చీడికాడ మండలం లోని జైతవరం గ్రామంలో తల్లిపాల వారసు వల్ల భాగంగా అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ కోడూరు సత్యవతి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా గ్రామ మహిళా పోలీస్ D.దేవి తల్లులు తీసుకోవలసిన జాగ్రత్తలు ఆరోగ్యం కోసం ఆహారం కోసం గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం అంగన్వాడి అందించే పథకాల కోసం వివరించారు ప్రతి పిల్లలకి అనుబంధ పోసహారం కాబట్టి ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. తల్లిపాలు బిడ్డలకు శ్రేయస్కర్మని ప్రతి ఒక్కరూ తల్లిపాలు బిడ్డలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ చిన్నమ్మలు డిజిటల్ అసిస్టెంట్ కళ్యాణి ఇంజనీరింగ్ అసిస్టెంట్ వినీస గ్రామంలో గల ఇద్దరు అంగన్వాడీ కార్యకర్తలు గ్రామంలో మహిళలు పాల్గొన్నారు.

## ఈ సూపర్ వాల్యూ డేస్‌లో విస్తృత శ్రేణిలో లభిస్తున్న నిత్యావసర వస్తువుల నుండి ఎంపిక చేసుకునే స్వాతంత్ర్యాన్ని ఆనందించండి

**నేషనల్, (విశాఖ సమాచారమ్):** భారీ పొదుపు మరియు విస్తృత శ్రేణి నిత్యావసర కిరాణా సామాగ్రుల నుండి గ్రేట్ ఫ్రీడమ్ ఫెస్టివల్ సందర్భంగా ఆగస్ట్ 10, 2022 వరకు ఎంపిక చేసుకునే స్వేచ్ఛను 'సూపర్ వాల్యూ డేస్ 'తో అమెజాన్ మీ కోసం తెస్తోంది. ప్రైమ్ సభ్యులకు 24 గంటలు ముందుగా ఆగస్ట్ 05, 2022 ఉ.12.00లకు యాక్సెస్ అందుబాటులోకి వస్తుంది. కిరాణా సామాగ్రుల, నిత్యావసరాలు మరియు గృహావసరాలు, ప్యాకేజ్ చేసిన ఆహారపదార్థాలు, వ్యక్తిగత సంరక్షణ మరియు శిశు, పెంపుడు జంతువుల సంరక్షణ ఉత్పత్తులు, ఇంకా మరిన్ని వస్తువుల పై 50% వరకు తగ్గింపును పొంది ఆనందించండి. దావత్, ఆశీర్వాద్, టాటా, కెల్లాగ్స్, నివియా, డాబర్, హిమాలయా, మరియు పాంపర్స్ వంటి ప్రజాదరణ పొందిన బ్రాండ్ల నుండి కస్టమర్లు గొప్ప ధరలు మరియు తాజా ఆఫర్లను ఒక ఏకైక ఆన్‌లైన్ డెస్టినేషన్ నుండి పొందగలరు.

రూ. 199 పై ప్రైమ్ సభ్యులు ఉచిత డెలివరీని పొందగలగుతారు, కనీసం రూ.. 1500ల కొనుగోలు చేసి రూ. 250లను తిరిగి పొందగలుగుతారు. మొదటిసారి ఆర్డర్ చేస్తున్న కస్టమర్లు కనీసం రూ. 1000ల విలువ గల ఆర్డర్ చేసి రూ. 100లను తిరిగి పొందగలుగుతారు. అంతే కాక, ఎస్‌బిఐ క్రెడిట్ కార్డులు మరియు క్రెడిట్ ఈఎంఐలను బజాజ్ ఫిన్‌సర్వ్ ఈఎంఐ కార్డ్ ఉపయోగించి నో-కాస్ట్ ఈఎంఐ, అమెజాన్ పే లేటర్, మరియు ఎంపిక చేసిన డెబిట్ మరియు క్రెడిట్ కార్డులను 10 ఆగస్ట్, 2022 వరకు ఉపయోగించటం ద్వారా అదనంగా 10 శాతం ఆదా చేసుకోగలుగుతారు.

## పేమెంట్ ట్రాకింగ్ కోసం స్మార్ట్ స్పీకర్ ను ఆవిష్కరించిన ఫోన్‌పే

**ఇండియా, (విశాఖ సమాచారమ్):** దుకాణాలలో నమ్మకమైన, సౌకర్యవంతమైన పేమెంట్ ట్రాకింగ్ కోసం స్మార్ట్ స్పీకర్ ను ఆవిష్కరించామని భారతదేశపు అగ్రగామి ఫిన్ టెక్ సంస్థ ఫోన్‌పే ప్రకటించింది. ప్రస్తుతం ఈ స్మార్ట్ స్పీకర్ 8 నగరాల్లో ఆవిష్కరించబడగా, ఇప్పటికే లక్షకు పైగా సాధనాలను ఫోన్‌పే మర్చంట్ భాగస్వాములు ఉపయోగిస్తున్నారు.

ఫోన్‌పే స్మార్ట్ స్పీకర్ 11 భారతీయ భాషల్లో పేమెంట్ నోటిఫికేషన్లను అందిస్తుంది. బ్యాటరీ లైఫ్ 4 రోజుల వరకు ఉంటుంది. 50 రూపాయల ప్రారంభ సెటప్ ఖర్చుతో, నెలకు 50 రూపాయల అద్దెతో షాపు వద్దే నేరుగా ఇన్ స్టాల్ చేయబడుతుంది. ప్రారంభ ఆఫర్ కింద నెలకు 25కు పైగా లావాదేవీలను జరిపిన మర్చంట్లకు ప్రారంభ సెటప్, నెలవారీ అద్దె 1 రూపాయికే లభిస్తుంది. తయారీ లోపాలు ఏమైనా ఉంటే, జీవిత కాలం పాటు ఉచిత మార్పిడీ అవకాశం కూడా ఉంది.

ఈ సందర్భంగా ఫోన్‌పే లోని ఆఫ్ లైన్ బిజినెస్ విభాగం హెడ్ వివేక్ లోచబ్ మాట్లాడుతూ, "మా మర్చంట్లు వ్యాపారాన్ని సులభంగా నడుపుతూ, అభివృద్ధి చేసుకునేందుకు వీలుగా ఫోన్‌పేలో మేము కొత్త కొత్త ఆఫరింగ్ లను నిరంతరం నిర్మిస్తున్నాము. స్మార్ట్ స్పీకర్ ను ఆవిష్కరించి, భారతదేశం నలుమూలల్లోనూ ప్రవేశపెట్టడం మాకు చాలా ఆనందంగా ఉంది. భారతదేశంలోని ప్రతి మర్చంట్ కు స్మార్ట్ స్పీకర్ అందుబాటులో ఉండాలన్నది మా లక్ష్యం అయినందున సెటప్, ఇన్ స్టలేషన్ ఖర్చులను చాలా వరకు తక్కువ చేశాము" అని అన్నారు.

2015 డిసెంబర్ నెలలో స్థాపించబడిన ఫోన్‌పే భారతదేశపు అతిపెద్ద పేమెంట్ల యాప్ గా అవతరించింది. వినియోగదారులు, వ్యాపారులు లాంటి వారిని డిజిటల్ మార్గంలో మేళవించే వీలు కల్పించింది. 390 మిలియన్లకు పైగా రిజిస్టర్డ్ వినియోగదారులను కలిగిన ఫోన్‌పేను ప్రస్తుతం ప్రతి నలుగురు భారతీయులలో ఒకరు ఉపయోగిస్తున్నారు. అంతేకాక, దేశంలోని 99శాతం పిన్ కోడ్లను కవర్ చేస్తూ, ద్వితీయ, తృతీయ, నాలుగో శ్రేణి, అంతకన్నా చిన్న పట్టణాలలోని 30 మిలియన్లకు పైగా ఆఫ్ లైన్ మర్చంట్లను కూడా ఈ సంస్థ డిజిటల్ మయం చేసింది.

# యువ సంఘర్షణ యాత్ర విజయవంతం చెయ్యండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ,ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోసం ఎదురు చూస్తున్న యువతను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వదిలేసింది రాష్ట్రంలో 2 లక్షల 40 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని నేటికి కూడా జాబ్ క్యాలెండర్ ప్రకటించలేదని అల్లూరి సీతారామ రాజు జిల్లా బీజేపీ యువ మోర్చా అధ్యక్షుడు లకే భాస్కర్ అన్నారు, శుక్రవారం పాడేరు జిల్లా బీజేపీ కార్యాలయం లో యువ సంఘర్షణ యాత్ర పై జిల్లా కార్యాలయం లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు అధ్యక్షత జరిగిన సమావేశంలో పాంగి రాజారావు మాట్లాడుతూ ఈ నెల 8 తేదీన అనంతగిరి లో యువ సంఘర్షణ యాత్ర ప్రవేశించి అరకు,డుంబ్రిగుడా ,హుకుంపేట, పాడేరు లో రోడ్డు షో ద్వారా ఈ యాత్ర చేపట్టనున్నాన్నుమని ఆయన తెలిపారు, అదేవిధంగా గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.కూడా కృష్ణారావు మాట్లాడుతూ ఆజాదీ కా అమృతోత్సవం భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సం?లు పూర్తయిన సందర్భంగా దేశమంతటా అజాడికా అమృతోత్సవ సంబరాలు జరుపుకుంటున్నది . భారతీయ జనతా యువమోర్చ (బీజేయుఎం) ఆంధ్రప్రదేశ్ , యువతను ఈ సంబరాలలో పాల్గొనే విధంగా యువసంకల్పయాత్ర , క్విజ్ పోటీలు , క్రీడా పోటీలు , దేశ భక్తుల జయంతి కార్యక్రమాలను పార్లమెంటు జిల్లా కేంద్రంలో ఈ ఉత్సవాలను నిర్వహించింది . యువ సంఘర్మణ యాత్ర రాష్ట్రంలో 2019 వ సం.లో ఏర్పడిన " జగన్ ప్రభుత్వం " నిరుద్యోగ యువత ఆశలపై నీళ్ళు చల్లింది . ఏటా వేల సంఖ్యలో పోలీసు ఉద్యోగాలు , ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తానన్న హామీ 3 సం?ల పాలనలో నిర్వీర్యమైపోయింది . ఉపాధి అవకాశాలు లేక యువత పొట్టచేత పట్టుకుని ఇతర రాష్ట్రాల వైపు చూస్తున్నారు . దేశానికి వెన్నెముక అయిన " రైతు " పంట విరామం దాకా వచ్చాడు . కౌలు రైతులు ఆత్మహత్యలకు పాలుపడుతున్నారు . మహిళల రక్షణ ప్రశ్నార్థకమైన పరిస్థితి దాపురించింది . ప్రాజెక్టుల పురోగతిలేదు . రాజధాని అభివృద్ధి లేదు - మౌలిక సౌకర్యాల కల్పన లేదు - పరిశ్రమల రాకలేదు . పప్పు , బెల్లాలు పంచుతూ ఇదే సంక్షేమం ఇంతకన్న రాష్ట్ర ప్రజలకు కావల్సింది ఏముంది ? ఏదో ఒక రూపంలో ప్రతి ఇంటికి ఒక రూపాయి పంచుతున్నాం కదా అనే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి అభివృద్ధి అంటే ఏమిటో తెలుసా అని నేడు యువత ప్రశ్నిస్తున్నది . తన పైన ఉన్న అవినీతి ముద్రను తొలగించుకోవడానికి ఆరంభ శూరత్వంలో సింగిల్ జడ్జి చేత తనిఖీ చేయబడిన తరువాతనే ప్రతి ప్రాజెక్టును ఆమోదిస్తామన్న ముఖ్యమంత్రి జగన్ నేడు తను చేపట్టిన ప్రతిపనిలో అవినీతి రాజ్యమేలుతుందనేది వాస్తవం ల్యాండ్ మాఫియా , ఇసుక మాఫియా , గ్రావెల్ మాఫియాతో రాష్ట్రంలో ఎక్కడ చూసినా అధికార పార్టీ నాయకుల అండదండలతో అవినీతి రాజ్యమేలుతోంది. మద్యపాన నిషేధాన్ని దశల వారీగా అమలు చేస్తానన్న హామీ " మద్యం దుకాణాలు " మండలాని ప్రారంభించేదాకా వెళ్ళింది . ఇలా చెప్పుకుంటూ పోతే జగనన్న మాట తప్పి మడమ తిప్పిన చైనాలు అనేకం ప్రశ్నిస్తే దారులు కేసులు ఇది రాష్ట్రంలో మూడేళ్ళ జగన్నాలన పరిస్థితి . రాష్ట్రంలోని ఏ ఒక్కరూ కూడా సంతృప్తిగా లేదు . ఈ పాలనను సాగనంపవలసిన సమయం ప్రింది . యువత మేల్కొనవలసిన సమయ మిదే. ప్రభుత్వంపై సమరశంఖం పూర్తించాల్సిన రాష్ట్రంలోని యువతను జాగృతం చేసి ఈ అవినీతి , అభివృద్ధి నిరోధక పాలనను డానికి భారతీయ జనతా యువ మోర్చ ( బి.జె.వై.ఎం ) రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన యువ సంఘర్షణ యాత్ర " లో మీరు భాగస్వాములుకండి . ఈ అరాచక పాలనకు నిరుద్యోగ యువత చోట ముంచిన జగన్ ప్రభుత్వం : బదు చేపట్టిన పాదయాత్రలో యువతి యువకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, సీనియర్ నాయకుడు పెనుమాక రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు సరభ వేమనబాబు, జిల్లా బీజేవైయఉ ఉపాధ్యక్షుడు మత్స్య కొండబాబు, జిల్లా కోశాధికారి ఆనంద్, పాడేరు బిజెపి మండల అధ్యక్షుడు పాంగి రవిచంద్ర ,గిరిజన మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆనంతయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# యువతరం మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** యువతరం మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. ఏయూ అమెరికన్ కార్నర్ లో గురువారం ఉదయం ఆజాదీకా అమృత్ మహోత్సవాలలో భాగంగా నిర్వహించిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. భారత ప్రభుత్వం సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖతో ఈ కార్యక్రమాన్ని ఏయూ నిర్వహించింది. ఈ సందర్భంగా రెక్టార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్య భారత్‌ను నిర్మించడానికి యువత భాగస్వామ్యం, సహకారం ఎంతో అవసరమన్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ వ్యసనాలకు బానిసలుగా మారితే ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. తద్వారా కెరియర్ నాశనం అవుతుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని యువతరం మత్తుపదార్థాలకు, వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.

కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి, బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఏయూ పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్, డాక్టర్ రవి విన్సెంట్, డాక్టర్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించండి. - సిపిఎం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనకాపల్లి జిల్లా పాయకరావుపేటకి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకురాలు పెద్దపాటి అమ్మాజీ కుమార్తె వివాహానికి వస్తున్న సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, నక్కపల్లి మండల కార్యదర్శి ఎం. రాజేష్‌లను అక్రమంగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్స్‌లకు తరలించడాన్ని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది.

నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాయకరావుపేట పెళ్ళికి వస్తున్నారనే కారణంగా పోలీసులు అత్యుత్సాహంతో సిపిఎం నాయకులను నిర్బంధించి అరెస్టులు చేయడం దుర్మార్గం. ముఖ్యమంత్రి పర్యటన పేరుతో సిపిఎం నాయకులను అరెస్టు చేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. సిఎం ఏ జిల్లాకు పర్యటనకు వెళ్ళినా ముందుగా సిపిఎం నాయకులను అరెస్టు చేయడం పరిపాటిగా మారింది. రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఎం నాయకులంటే ఎందుకు అంత భయం? మీరు ప్రజలకు చేస్తున్న అన్యాయాలను ప్రశ్నిస్తారనా? చట్టాలను ఉల్లంఘించి, ప్రజాస్వామ్యంలో పౌరులు హక్కులకు భంగం కలిగించే విధంగా రాత్రి 11 గంటల సమయంలో సిపిఎం నాయకుల ఇళ్లను చుట్టు ముట్టి ఇళ్ళను ఎందుకు సోదాచేసారు? నాయకుల ఇళ్ళ చుట్టూ ఉన్న ఇళ్లలో కూడా సోదాలు చేయడం దుర్మార్గం. అరెస్టు చేసిన నాయకులను భేషరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

# సీడ్స్'ను సందర్శించిన మంత్రి అమర్నాథ్

## గ్యాస్ లీక్ ఘటనపై ఆరా





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** బ్రాండిక్స్ కంపెనీ ఆవరణలో వున్న సీడ్స్ పరిశ్రమలో గ్యాస్ లీకై పలువురు అస్వస్థతకు గురైన ప్రదేశాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం పరిశీలించారులి..మంత్రి వెంట ఎలమంచిలి శాసనసభ్యులు కన్నబాబు రాజు,కలెక్టర్ రవి సుభాష్ తదితరులు వున్నారు ..గ్యాస్ లీక్ అయిన ఎమ్.1 యూనిట్ ను పరిశీలించారు..కార్మికులు ఎన్ని గంటలకు బయటకు వచ్చారు? ప్రమాదకర గ్యాస్ ఎక్కడ నుంచి బయటకు వచ్చింది? వరుసగా రెండుసార్లు ఇటువంటి సంఘటనలు ఎందుకు జరిగాయని కంపెనీ ప్రతినిధులను మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. అలాగే కార్మికుల భద్రత కోసం తీసుకున్న జాగ్రత్తలపై కూడా అమర్నాథ్ అడిగి తెలుసుకున్నారు...దీనికి కంపెనీ ప్రతినిధులు సమాధానం ఇస్తూ విషవాయువు బయట లోపల రాలేదని కంపెనీ ఆవరణలో వచ్చిందని తెలిపారు. గ్యాస్ ఈ విధంగా ఎందుకు వస్తుందన్న విషయం తెలియడం లేదని చెప్పారు...వెంటనే పరిశ్రమలు, కాలుష్య నియంత్రణ అధికారులను మంత్రి అమర్నాథ్ పిలిచి ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి త్వరగా నివేదిక అందించాలని ఆదేశించారు.

# మిస్సోరి స్టేట్ యూనివర్సిటీతో ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కోర్సు నిర్వహణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయం మిస్సోరి స్టేట్ యూనివర్సిటీతో ఎం.ఎస్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కోర్సును నిర్వహిస్తున్నట్లు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు.డిగ్రీ, బిటెక్ కోర్సులు పూర్తిచేసిన వారు ఈ కోర్సులో చేరడానికి అర్హులన్నారు. మెదటి సంవత్సరం ఆన్‌లైన్ విధానంలో భారత్‌లో పూర్తిచేయాలని, రెండవ సంవత్సరం మిస్సోరి స్టేట్ యూనివర్సిటీలో చదవాల్సి ఉంటుంది.

బిబిఏ, బికాం, బిసిఏ, బిటెక్ చదివిన వారు ఈ కోర్సులో చేరడానికి అర్హులు. అమెరికాలో విద్యను పూర్తిచేసిన తరువాత మూడు సంవత్సరాలు అమెరికాలో ఉద్యోగం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. కోర్సు ఫీజుగా మెదటి సంవత్సరం రూ 3.6 లక్షలు, రెండవ సంవత్సరం 6.1 లక్షలు చెల్లించాలన్నారు. నాక్ ఏ గ్రేడ్ కలిగిన విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రధమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులన్నారు. పూర్తి వివరాలను ఏయూ అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ కార్యాలయం నుంచి పొందవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశంలోనే అత్యధిక సంఖ్యలో 62.79 లక్షల పింఛన్లు మంజూరు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మండలం పరిధిలో గల మొత్తం జనాభాలో 20% మందికి పింఛన్లు రూపంలో ఆర్థికంగా ఆదరిస్తున్న ప్రజా ప్రభుత్వం మనది ఎమ్మెల్యే అలజంగి జోగారావు వెంకంపేట గ్రామ పంచాయతీలో జరిగిన పార్వతీపురం మండల స్థాయి నూతన వైయస్ఆర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు కి ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రజలు అపూర్వ స్వాగత సుమాంజలి పలికి వేదిక వద్దకు తోడ్కొని వెళ్ళడం జరిగినది. కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు ముందుగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాటలాడిన అనంతరం, లబ్ధిదారులు తమకు కలిగిన లబ్ధికి సంతోషిస్తూ సీఎం వైఎస్ జగన్ కి ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం వేదికపై ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రాష్ట్ర గౌ, ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్రెడ్డి గారు బడుగు, బలహీనర్గాలకు, వయోవృద్ధులు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు ఇలా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరినీ ఆదుకొనే ఉద్దేశంతో వారికి ఆర్థికంగా అండగా నిలిచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 3.10 లక్షల మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేస్తూ మొత్తం ఈ నెల రాష్ట్ర వ్యాప్తంగా 62.79 లక్షల మందికి గానూ 1596.77 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది అని అందులో బాగంగా మన పార్వతీపురం మండలం పరిధిలో ఈ నెల కొత్తగా 475 మందికి మంజూరు చేయడం జరిగినది అని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే అత్యధికంగా పింఛన్లు మంజూరు చేసి ప్రజలకు అంద దండగా నిలవడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మజ్జి శోభారాణి, వైస్ ఎంపీపీ సిద్ధ జగన్నాధ రావు, ఏఎంసి చైర్ పర్సన్ భాగ్యశ్రీ, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, స్థానిక సర్పంచ్ తీల్ల కృష్ణారావు, మండల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధి దారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రావణమాసంలో ఆర్జిత సేవలకు సన్నాహాలు

**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంను అందరి సహకారంతో మరింతగా అభివృద్ధి చేయనున్నట్లు ఆలయ ఈవో దర్భముళ్ళ భ్రమరాంబ అన్నారు.. నూతన ఈవో గా బాధ్యతలు స్వీకరించిన బ్రమరాంబ ను బుధవారం కొండ దిగువన ఇఓ కార్యాలయములో పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రావణమాసంలో గర్భాలయంలో

నిర్వహించాల్సిన ఆర్జిత సేవలు, ఇతర పూజాది కార్యక్రమాలు, ఇతరత్రా అంశాలపై ఈవో సభ్యుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు..

శ్రావణ మాసం వరకూ మాత్రమే

భక్తుల సౌకర్యార్థం సహస్రనామార్చన.. లక్ష తులసి పూజ.. స్వర్ణ పుష్పార్చన, స్వర్ణ తులసీదలార్చన

సేవలను గర్భాలయంలో నిర్వహించడానికి కొన్ని ప్రతిపాదనలు తయారు చేశారు . వీటిని సభ్యులకు వివరించి తదుపరి రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ అనుమతి కి పంపిస్తున్నట్లు ఈవో చెప్పారు.. అక్కడ నుంచి తగిన అనుమతులు రాగానే శ్రావణ మాసంలో ఆయా ఆర్జిత సేవలను గర్భాలయంలో భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

ఇదే సమయంలో ఆలయము బయట కూడా ఆయా ఆర్జిత సేవలు యథాతథముగా కొనసాగుతాయని ఇఓ చెప్పారు.

**మూడు ప్రాంతాల్లో స్వాగత ద్వారాలు**

ఆనందపురం నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం గండిగుండం సభ్యులు ప్రాంతంలోనూ హనుమంతువాక జంక్షన్, భైరవవాక ఆలయం వద్ద స్వాగత ద్వారాలు ఏర్పాటు చేసే ప్రతిపాదన కు సంబంధించి ధర్మకర్తల మండలి సభ్యుడు గంట్ల శ్రీనుబాబు ప్రస్తావించారు.

వీటిని ఏర్పాటు చేసినట్లయితే భక్తులకు మరింత సులభతరమైన ప్రయాణం అందించే అవకాశం కలుగుతుందన్నారు.

ఇందులో కొన్ని ప్రతిపాదనలు గతంలోనే ఉన్నాయని వీటిని పరిశీలిస్తామని ఇఓ హామీ ఇచ్చారు

.అంతేకాకుండా సింహగిరిపైన భక్తులు కు కల్పించాల్సిన మరిన్ని మెరుగైన సదుపాయాలుపై సభ్యులు విపులంగా చర్చించారు.. తదుపరి ధర్మకర్తల మండలి సభ్యులు అంతా ఈఓ ను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యుల గంట్ల శ్రీనుబాబు దినేష్ రాజు, సంపంగి శ్రీనివాసరావు, పాత్రుడు, సతీష్, ,శ్రీదేవి వర్మ ఎం.రాజేశ్వరి .. డి.రామలక్ష్మి ప్రత్యేక ఆహ్వానితులు చందు యాదవ్. గేదెల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతివారం ప్రగతి కనబరచాలి



**శ్రీకాకుళం:** పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపడుతున్న భవన నిర్మాణాలలో ప్రతివారం ప్రగతి కనబరచాలని పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం ప్రభుత్వ భవన నిర్మాణాలు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల నిర్మాణాలు, కాంపోనెంట్ నిధులు తదితర అంశాలపై కమీషనర్ కోన శశిధర్ తో కలసి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల్లోని ఎంత ఖర్చు చేయగలుగుతారో మరిన్ని పనులు చేపట్టవచ్చని అన్నారు. ప్రతి వారం ప్రగతిని ఆయా శాఖల అధికారులు కనబరచేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. నిర్మాణాలకు అవసరమైన సిమెంట్ ను కోరిన విధంగా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. నిర్మాణాలను సాధ్యమైనంత వేగంగా చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాతకర్, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎం.రోజారాణి, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజినీర్ టి.ఎస్.ప్రసాద్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యాన్నదానానికి భారీ విరాళం



**శ్రీ కూర్మం:** గురువారం శ్రీ కూర్మనాథ స్వామి దేవస్థానం శ్రీకూర్మం నిత్యాన్నదాన పథకానికి శ్రీకాకుళం వాస్తవ్యులు శ్రీ జీరు. దుర్గయ్య గారు రూ.1,00116/- (ఒక లక్షా నూట పదహారు రూపాయలు) అందజేశారు. వారు కోరుకున్న రోజున వారి గోత్రనామాలతో పూజ చేయించి అన్నదానం జరుపబడును. దాత లెవరైనా ముందుకు వచ్చి అన్నదానానికి మరియూ శాశ్విత కట్టడముల గురించి నగదు రూపేణ వస్తు రూపేణా ఇవ్వదలచినవారు కార్యనిర్వహణ అధికారి వారికి సంప్రదించ గలరు. ఈ. కార్యక్రమంలో ఇ. ఓ గురునాథ్ రావు పాలకమండలి సభ్యులు శ్రీనివాసరావు (వాసు)మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రభుత్వలక్ష్యమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు.82 వ వార్డు కార్పొరేటర్ పట్టణ అధ్యక్షులు మందపాటి సునీత జానకిరామరాజు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అనకాపల్లి వార్డులో మూడవ సచివాలయం పరిధిలో గురువారం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అమర్నాథ్ పలు ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు అమర్నాథ్ పై పూల వర్షం కురిపించి తమ అభిమానాన్ని. హారతులు పట్టి పుష్ప గుచ్చాలు అందచేశారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలంతా ఆనందంగా వుండాలని,అందరికీ ప్రభుత్వం నుంచి ఏదో ఒక సాయం అందాలన్న లక్ష్యంతో సిఎం జగన్మోహనరెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రతి వంద ఇళ్లల్లో 99 ఇళ్లకు జగన్మోహనరెడ్డి ప్రభుత్వం సాయం అందించింది అని అమర్నాథ్ తెలియజేశారు.స్థానికంగా వున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రతి సచివాలయానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేశారు అని అమర్నాథ్ చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు గడప గడపకు వెళ్లి ప్రజలకు తెలియజేయాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశించారని అమర్నాథ్ చెప్పారు.

ఈ సందర్భంగా గాంధీనగర్ లోని మరిడిమాంబ గుడి నుంచి ఇమాన్యూవల్ పార్కు వరకూ 34 లక్షలు రూపాయలతో నిర్మించ తలపెట్టిన రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. ఆ తరువాత శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానం ఆధ్వర్యంలో సుదురుపాటి తాతాజీ నిర్మించ తలపెట్టిన సుదురుపాటి వరహాలు కళ్యాణ మండపానికి మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ జి .రామ్మూర్తి , గ్రామ పెద్దలు, కొణతాల మురళీకృష్ణ,రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలక రవి, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ,83వ వార్డు ఇంచార్జ్ జాజుల రమేష్, మున్నూరు శ్రీను,జోనల్ కమిషనర్ కనకమాలక్ష్మి,పలకా రాము,పొలమరశెట్టి మురళి, పెతకంశెట్టి జగన్మోహన్ రావు,సకల గోవిందు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ పై జివిఎంసి కమిషనర్ ఆగ్రహం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పారిశుధ్యం సరిగా నిర్వహించడం లేదని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ శానిటరీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మూడవ జోన్, 21వ వార్డు పరిధిలోని పాండురంగాపురం, ఆర్కె బీచ్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా పాండురంగాపురంలో గత రెండు రోజుల నుండి వ్యర్థాలను తొలగించక పోవడంపై శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వెంటనే క్లాప్ వాహనాన్ని రప్పించి, వ్యర్థాలను తొలగించారు. యుద్ధ ప్రాతిపదికన రోడ్లు శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు. బీచ్ రోడ్డులో పలు దుకాణాలను ప్లాస్టిక్ వినియోగంపై తనిఖీలు నిర్వహించారు. బీచ్ రోడ్డులో కొబ్బరి చెట్ల వద్ద డస్ట్ బిన్లు అస్తవ్యస్తంగా వుండడం గమనించి ఆయనే స్వయంగా సరిచేశారు. బీచ్ రోడ్డులో ప్లాస్టిక్ వినియోగం లేనప్పటికీ బయటి నుండి వచ్చే పర్యాటకులు ఆహార పదార్థాలను ప్లాస్టిక్ కవర్లలో తెచ్చుకొని వాటిని డస్ట్ బిన్లలో వేయకుండా బహిరంగంగా పడవేస్తున్నారని, వారిపై నిఘా పెట్టి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఎంతో సుందర నగరమైన విశాఖను పర్యావరణంలో ప్రధమ స్థానంలో ఉంచేందుకు నగర కీర్తిని పెంపొందించేందుకు ప్రజలు సహకరించాలని సూచించారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్ వై. శ్రీనివాస రావు, జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, ఎఎంఓహెచ్ డాక్టర్ కిరణ్, ఎసిపి వెంకటేశ్వరరావు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, తదితరులు పాల్గొన్నారు.


## తిరుపతిలో మీకోసం ఒక అందమైన ఉద్యానవనంలో ప్రశాంతమైన నివాసం.





తిరుపతి బస్ కాంప్లెక్స్ నుంచి కేవలం 8 కిలోమీటర్ల దూరంలో 14 ఎకరాల సువిశాల ఉద్యానవన ప్రాంగణంలో అన్ని విధముల వసతి సౌకర్యాలతో కేవలం 40 లక్షల రూపాయలకే (రెండుగదుల రిసార్ట్) ప్రతి రూమ్‌లోను 1.5 టన్ ఏసీ, డబుల్ కాట్ మంచం మరియు పరుపు, హాలులో సోఫా, సెంటర్ టేబుల్, కిచెన్‌లో గ్యాస మరియు వంట పాత్రలు, బాత్‌రూమ్‌లలో గీజర్ వంటి సౌకర్యాలు, క్లబ్ హౌస్, పూర్తి సెక్యూరిటీ, రెస్టారెంట్, స్విమ్మింగ్ పూల్, ఆధునిక జిమ్, మల్టీ పర్పస్ హాల్, సీసీ కెమెరా పర్యవేక్షణ, ఇంటర్ కామ్, ఇండోర్ గేమ్స్, రక్షిత మంచినీరు, నడక దారి, అన్ని రకముల రవాణా సౌకర్యాలు).

పూర్తిగా సౌకర్యవంతంగా తీర్చిదిద్దబడిన డబుల్ బెడ్‌రూమ్ రిసార్ట్‌ను వెంటనే సొంతం చేసుకోండి. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ అనుమతితో శరవేగంతో నిర్మితమవుతున్న ప్రశాంతి నగర్‌లో ఒక అందమైన, ఆధునికమైన నివాసం లేదా రిసార్ట్‌ను కొనడం ద్వారా మీరు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఆధ్యాత్మికమైన, ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన జీవితాన్ని పొందవచ్చు.

రిసార్ట్ అద్దెకు ఇచ్చి లభించు అద్దెలో సగభాగం ఏరోజుకారోజు లభించే సౌకర్యంతో బాటు ఈ విధమైన ఒప్పందంలో రిసార్ట్ కొనుగోలుదారుకు ఏటా 15 రోజుల ఉచిత వసతి సౌకర్యం కూడా లభిస్తుంది. ఏడాది పొడవునా విద్యుత్, పారిశుద్ధ్యం వంటి నిర్వహణ ఖర్చులు రిసార్ట్ యాజమాన్యం భరిస్తుంది.

విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక తిరుపతిలోని ఈ ప్రాజెక్టుకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోంది.

మరిన్ని వివరాలకు సంప్రదించండి:

9393949345 లేదా 8247526179

ఇప్పటి వరకు 40 యూనిట్లతో ఒక బ్లాక్ నిర్మాణం పూర్తికాగా రెండవ బ్లాక్ నిర్మాణ దశలో ఉంది.

సింగిల్ బెడ్‌రూమ్ : రూ. 30లక్షలు

డబుల్ బెడ్‌రూమ్ : రూ. 40లక్షలు

మార్కెటింగ్ ఏజెంట్లకు ఆహ్వానం 9393949345


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999.